నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1
యాదాద్రిభువనగిరి
శుక్రవారం 18 ఆగస్టు 2023

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-చండూర్

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మునుగోడు బైపాస్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం పనులు వేగవంతం కావాలని, నాణ్యత పాటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న, ఉన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలి

నవతెలంగాణ-పెద్దవూర

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గణపురం భీమయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగార్జునసాగర్ పెద్దవూర వేల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలన్నారు. కోర్టు కేసులు క్లియర్ చేసి ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. అనంతరం పలువురి ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీర రాఘవులు, మండల అధ్యక్షులు వీరాంజనేయులు, సైదానాయక్, తావూరియా తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌లోకి... బస్సులు పోట్లే...

- పైసల్ పెట్టిన ప్రయోజనం శూన్యం
- 20 ఏండ్ల క్రితం ప్రారంభించిన కేసీఆర్
- నిరుపయోగంగా మారిన వైనం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సరిగ్గా 20 ఏళ్ల క్రితం తెలంగాణ సీఎం కేసీఆర్ ఓ బస్ స్టాండ్ ప్రారంభోత్సవం చేశారు. అప్పుడాయన ఉమ్మడి ఏపీ రవాణా శాఖ మంత్రి. కొన్నాళ్ల పాటు వెలుగు వెలిగిన ఆ బస్టాండ్ ముణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరింది. దాదాపు రెండేండ్ల క్రితం రూ.లక్షలు వెచ్చించి పునరుద్ధరించినా.. ప్రయోజనం లేకుండాపోయింది. పట్టణం నడిమధ్యలో నిలువనీడలేకుండా ట్రాఫిక్‌లో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నా ఎవరికీ పట్టడంలేదు. ఇంతకీ ఆ పట్టణం ఎక్కడుంది. అక్కడ అసలేం జరిగిందో ఓసారి చూద్దాం..

నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ పట్టణం. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ఉండటంతో నిత్యం ప్రయాణీకులు రద్దీ నెలకొంటుంది. సరిగ్గా రెండు దశాబ్దాల కిందట ప్రస్తుతం సీఎం కేసీఆర్, అప్పటి రవాణా శాఖ మంత్రి 5 మార్చి,1999న కొత్త బస్టాండ్ ప్రారంభోత్సవం చేశారు. కొంతకాలంపాటు హైదరాబాద్- విజయవాడపై వెళ్లే ఆర్టీసీ బస్సులు ఇక్కడ ఆగేవి. ఆ తర్వాత హైవే విస్తరణలో భాగంగా పట్టణ శివారుల మీదుగా బైపాస్ నిర్మించారు. ఆర్టీసీ బస్సులన్నీ బైపాస్ మీదుగా వెళ్లడం ప్రారంభించాయి. దీంతో బస్సులు ఆగడం పూర్తిగా తగ్గిపోయింది. మౌలిక సదుపాయాల లేమి, నిర్వహణలోపంతో ఇటువైపు ప్రయాణీకులు కన్నెత్తిచూసేవారు కరువయ్యారు. చుట్టుప్రక్కల 40 గ్రామాల ప్రజలు హైదరాబాద్, విజయవాడ, నల్లగొండకు రావాలంటే నకిరేకల్‌కు చేరుకోవాల్సిందే.

పూర్వ వైభవం కలేనా..?

తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక... ఈ బస్టాండ్‌కు పూర్వ వైభవం వస్తుందని భావించారు. అయితే అది కలగానే మిగిలింది. మాజీ ఎమ్మెల్యే వీరేశం బస్టాండ్ ను రీ-ఓపెన్ చేయించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నిర్వహణలోపంతో ఆర్టీసీ బస్టాండ్ ఆనవాళ్లు లేకుండాపోతోంది. మరోవైపు నకిరేకల్‌లో బస్సు ఆపడానికి కూడా కండక్టర్‌లు ఇష్టపడటంలేదు. చీకటైతే ఊళ్లోకి రామంటూ డ్రైవర్లు తెగేసి చెబుతున్నారు.

రాత్రి అయితే పట్టణంలోకి నో..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, మధిర, ఖమ్మం, భద్రాచలం, ఉమ్మడి నల్లగొండలోని కోదాడ, విజయవాడ డిపోలకు చెందిన బస్సులు హైదరాబాద్‌కు వెళ్లాలంటే నకిరేకల్ నుంచి వెళ్లాల్సిందే. ఉదయం 6గంటల నుంచి రాత్రి 6గంటల వరకు పట్టణంలోకి ప్రయాణికులను చేర్చుతున్న ఈ డిపోల బస్సులు రాత్రి అయితే నకిరేకలా..? అదెక్కడా..? అన్న మాదిరిగా ప్రయాణికుల వైపు చిన్నచూపు చూస్తున్న పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో నకిరేకల్ నుంచి హైదరాబాద్ వెళ్లాలన్నా, హైదరాబాద్ నుంచి నకిరేకల్ రావాలన్నా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బైపాస్ ఏర్పాటు చేయకముందు అన్ని డిపోల బస్సులు నకిరేకల్ పట్టణం నుంచి పోయేవి. బైపాస్ ఏర్పాటు చేసిన తర్వాత రాత్రి సమయాల్లో నకిరేకల్ ప్రయాణికులను పట్టించుకోవడంలేదు. కొంత మంది ప్రయాణికులు విసిగి వేసారి బైపాస్‌లోనే దిగుతామని బస్సు ఎక్కి గమ్యస్థానాలకు నడుచుకుంటూ వెళ్తున్న పరిస్థితి ఉంది.

పునరుద్ధరించినా నో యూజ్..

కాగా వివిధ కారణాలతో 2010 నుంచి ఈ బస్టాండ్ వినియోగంలో లేకుండా పోయింది. దీంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో రూ.52 లక్షల నిధుల వ్యయంతో ఇటీవల ఈ బస్టాండ్‌ను పునరుద్ధరించి తిరిగి ప్రజల వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. కానీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది బస్టాండ్ నకిరేకల్ పట్టణానికి దూరంగా ఉండడం సదర్ బస్టాండ్ లోకి అన్ని ఆర్టీసీ బస్సులు వెళ్లకపోవడంతో ప్రయాణికులు షరామాములు కానీ ఆ బస్టాండ్ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని అన్ని ఆర్టీసీ బస్సులు నకిరేకల్ బస్టాండ్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 10 లక్షలు,రాష్ట్ర వాట కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దండు మల్కాపురంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేదలకు పంచాలన్నారు.చిన్న కొండూరు,తూప్రాన్ పేటలో ఉన్నలో ఉన్న దిల్ సంస్థకు చెందిన భూములను భూమి లేని నిరుపేదలకు పంచాల న్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ చౌటుప్పల్ లో నెలకొల్పాలన్నారు. పిలాయిపల్లి కాలువను త్వరగా నిర్మించి గోదావరి నీళ్లతో చెరువులు,కుంటలు నింపాలన్నారు. మండలంలో వంద పడకల ఆసుపత్రిని ఆధునీకరించి,ఏరియా హాస్పిటల్‌ని అభివృద్ధి చేయాలన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. మండలంలో నెలకొన్న అంతర్గత డ్రైనేజీ,సిసి రోడ్లు,మురికి కాలువలు వెంటనే నిర్మించాలన్నారు. స్థానిక పరిశ్రమలు వెదజల్లే కాలుష్యాన్ని నియంత్రించాలి.చౌటుప్పల్ నుండి బొల్లెపల్లి వయా భువనగిరి బస్సును పునరుద్ధరించాలన్నారు. మండలంలో ఉన్న చెరువులు తుము కుంటలు వెంటనే మరమ్మతు చేయాలి డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి,గడ్డం వెంకటేష్,సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,సింగిల్ విండో మాజీ చైర్మెన్ చిర్క సంజీవరెడ్డి,అంజయ్య,శ్రీనివాస్,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

5కే రన్‌ను విజయవంతం చేయండి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఈనెల 19 న ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై నిర్వహించే 5కె రన్ ను విజయవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఎన్నికల విభాగం అధికారులతో మాట్లాడుతూ ఈనెల 19 శనివారం నాడు భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో ఉదయం 6 గంటలకు స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఓటరు నమోదు అవశ్యకత, ఓటు హక్కు వినియోగం తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు 5 కే రన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి రైల్వే స్టేషన్ వరకు తిరిగి జూనియర్ కాలేజీ వరకు, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి ఆలేరు తహసిల్దార్ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు తిరిగి తహసీల్దార్ కార్యాలయం వరకు ఉదయం 6 గంటలకు 5 కే రన్ ఉంటుందని, జిల్లాలోని యువత, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అన్ని శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, కళాశాలలవిద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, మెప్మా మహిళా బృందాలు, ఆశా సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, యాదగిరిగుట్ట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పొత్తులు కుదిరితే సరే.. కుదరని పక్షంలో ఒంటరి పోటీకి సిద్ధం

- సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు కుదిరితే కలిసి పని చేస్తాం..లేని పక్షంలో దేవరకొండలో ఒంటరిగా పోటికి సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన దేవరకొండ నియోజక వర్గ విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్నంతకాలం పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించబడ్డాయని, ప్రస్తుత పాలకవర్గాలు పేద, మధ్యతరగతి కార్మిక వర్గాలను విస్మరించి పాలన సాగిస్తున్నారని, ఎర్రజెండా పార్టీలు ఎంత బలంగా ఉంటే దేశానికి అంత రక్ష అన్నారు. కమ్యూనిస్టుల అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో మరింత పెరిగిందని, కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే ఉత్పత్తి వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని, ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీల అమలు కోసం పోరా టాలు నిర్వహించాలని, ప్రజా సమస్యలే అజెండాగా భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుం దన్నారు. రాబోయే రోజులలో కమ్యూ నిస్టు పార్టీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తుందని, రానున్న ఎన్నికలకి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అజయ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, ఎండీ.మైనోద్దీన్, శ్రీరామదాసు కనకాచారి పోలే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనసన్మానం



నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని సంగెం నుండి నూతనకల్ మండలకేంద్రానికి రోడ్డు రవాణా నిర్మాణపనులకు రూ.12 కోట్ల నిధులతో మంజూరు చేసిన ఎమ్మెల్యే గాదరికిశోర్ కుమార్‌కు తిరుమలగిరి మండలకేంద్రంలో క్యాంప్ ఆఫీసులో శాలువాతో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.కృతజ్ఞతలు తెలిపిన వారిలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,చిల్పకుంట్ల సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పులుసు లింగమల్లయ్య,ఎస్సీ సెల్ మండలఅధ్యక్షుడు బత్తుల విజయకుమార్ ,సీనియర్ నాయకులు రేసు వెంకటేశ్వర్లు, బత్తుల సురేష్ తదితరులు ఉన్నారు.

యానాల రాజ్యం మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) సాంభూతిపరురాలు యానాల రాజ్యం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, బహు రోజు ఇందిర, యానాల కృష్ణారెడ్డి, బీ. ప్రకాష్‌రావు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి

- స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఆగస్టు 6 శాసనసభలో ఆమోదం పొందిన ఆర్టీసీ విలీన బిల్లు ప్రక్రియను వేగవంతం చేయాలని స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమించిన విలీన కమిటీ చైర్మెన్, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, ఆర్టీసీ చైర్మెన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు ఇచ్చిన మెమోరాండం కాపీలను గురువారం స్థానిక డిపోలో కార్మికులకు సంఘం ఆధ్వర్యంలో ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీనం వల్ల కార్మికులకు జరిగే నష్టాలను నివారించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ విలీనం పట్ల జరిగే లాభనష్టాలను కలుపుకొని దాదాపు 88 అంశాలను ఈ మెమోరాండంలో పందుపరచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో కార్మికసంఘాలకు చోటు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు పాతపద్ధతిలోనే మెడికల్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పెన్షన్ సౌకర్యం ఉండాలన్నారు.విలీనానికంటే ముందుగా 2017, 2021 వేతన సవరణ చేయాలని,లేని పక్షంలో కార్మికులకు భారీగా నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.డిపో స్పేర్ విధానం ఎత్తివేసి భారత రాజ్యాంగానికి, చట్టాలకు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగావున్న ఆర్టీసీ రెగ్యులేషన్స్ సమూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. 2013 వేతన సవరణ బకాయిలు సీసీఎస్, పీఎఫ్ సంస్థలకు చెల్లించాల్సిన డబ్బులను వేంటనే విడుదల చేయాలన్నారు. ఓవర్ టైం డ్యూటీ లు రద్దుచేసి 8 గంటల పని విధానం అమలుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు గుండు రమేష్, ఉప్పు లక్ష్మయ్య, విప్లవరెడ్డి, టీబీ.రావు, నాగమల్లు, సురేష్, ఆశీర్వాదం, సైదులు, ముస్తాఫా, ఎంఎస్.రావు, శ్రావణ్‌కుమార్, మంజుల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జామచెట్లబావి, కొండాపురం రోడ్డుకు మరమ్మతులు



మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి నుంచి కొండాపురం వెళ్లే రోడ్డుకు గురువారం స్థానిక కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ మరమ్మతులు చేయించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సహకారంతో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2 లక్షలతో వర్షాలకు దెబ్బతిన్న రోడ్డుకు మొరంపోసి చదును చేసి మరమ్మతులు చేశారు. కార్యక్రమంలో రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ దబ్బెటి రమేష్, నాయకులు మన్నె మల్లయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ పత్రికలో
పనిచేయుటకు
సబ్‌ఎడిటర్ కావలెను
సెల్: 9490099357,9490099332
అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

మిర్యాలగూడ: కేంద్రంలో పరిపాలించే బీజేపీ ప్రభుత్వం ప్రజల మీద మోపే భారాలను మోసాలను ప్రజలకు తెలిసేలా సాంస్కృతిక ఉద్యమాలు చేపట్టాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రజానాట్యమండలి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ దేవుడి పేరుతో మోడీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కళారూపాల ద్వారా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజానాట్యమండలిపైన ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల మీద ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పాటలు, ఆటల ద్వారా ప్రజల మధ్య తీసుకపోవల్సిన బాధ్యత ప్రజానాట్యమండలి పైన ఉందని చెప్పారు. ఈ నెల 27న డివిజన్ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని, కళాకారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరుశురాములు, ప్రజానాట్యమను జిల్లా అధ్యక్ష, కార్యదర్శు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, సీనియర్ కళాకారుడు పోలేని నగేష్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పోలేపల్లి రమణ, పల్లె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైరు చోరీ

- మూడురోజులైనా నమోదు కానీ కేసు
- పోలీసులకు తలనొప్పిగా మారిన చోరీ



ఆత్మకూర్‌ఎస్: మండలంలో మళ్లీ వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ కాపర్ వైర్ల చోరీలు జరుగుతున్నాయి.ఏడాదిన్నర కాలంగా పెద్దగా వ్యవసాయ మోటార్ల వద్ద చోరీలు లేకపోవడంతో రైతులు ప్రశాంతంగా వ్యవసాయ పనుల్లో ఉండగా వారం రోజులుగా మండలంలో ఏపూరు, ఆత్మకూర్, ఏనుబాముల గ్రామాల శివారులో వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న వ్యవసాయ మోటార్ స్టార్టర్‌కు మధ్యలో ఉన్న కాపర్ వైర్ ల చోరీలు కొనసాగుతున్నాయి.వారం రోజుల కింద ఏపూర్‌లో సుమారు 25మందికి పైగా రైతుల మోటార్ల వద్ద రాత్రి వేల గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ కాపర్ వైర్ చోరీ జరిగిందని బాధితరైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా ఆత్మకూర్, ఏనుబాముల గ్రామాల శివారు ప్రాంతాల్లో ఈనెల 15న అర్ధ రాత్రి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోలో వచ్చి మోటార్ల వద్ద కేబుల్‌వైర్లు చోరీ చేస్తుండగా రైతులు కాపుకాసి పట్టుకున్నారు.అందులో ఇద్దరు ఆటోలో పరారు కాగా ఒకర్ని పట్టుకొని ఏనుబాముల సర్పంచ్‌కు అప్పగించగా సర్పంచ్ మీరా ఆ వ్యక్తిని అదేరాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్టు తెలిపారు.3రోజులైనా చోరీకి పాల్పడి తప్పించుకున్న వ్యక్తుల జాడ తెలియలేదు.కాపర్ వైర్ చోరీ జరుగుతున్నట్లు ఫిర్యాదు చేసినా చోరీ జరుగుతున్నపుడు రైతులు ప్రత్యక్షంగా పట్టుకొని పోలీసులకు అప్పగించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదిన్నర క్రితం ఇలాంటి మోటార్ స్టార్టర్ కేబుల్ వైర్ ల చోరీకి చెందిన కేసు విచారణ చేస్తున్న క్రమంలోనే అప్పట్లో పని చేసిన ఎస్ఐ లింగయ్య సస్పెండ్ అయ్యారు.అందుకే చోరీ కేసులంటే మండలంలో పోలీసులకు కలిసి రాలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విచారణ చేస్తున్నాం:ఎస్ఐ వెంకట్‌రెడ్డి

కాపర్ వైరు చోరీ జరుగుతున్నట్లు తెలిసింది.చోరీకి పాల్పడిన వ్యక్తిని రైతులు స్టేషన్‌లో అప్పగించారు.మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేస్తున్నాం.పరారైన వారిని త్వరలో పట్టుకొని కేసు నమోదు చేస్తాం.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,రామన్నపేట
OS.No.323 OF 2021
Between:
బోదాసు మారయ్య & 2 others ....వాదులు
AND
నక్క పద్మ & 2 others ....ప్రతివాదులు
To,
శ్రీమతి నక్క పద్మ భర్త:యాదయ్య, వయస్సు:40 సం॥లు, R/o. మారెపల్లి గ్రామం,అనుముల మం॥ నల్లగొండ జిల్లా గారికి ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా!
పై దావాలో మిమ్ములను మొదటి ప్రతివాదిగా చేర్చడం జరిగినది. గౌరవనీయులైన కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిన కూడా మరియు మీరు పై దావాలో మొదటి ప్రతివాది అని తెలిసి మీరు హాజరుకావలసిన తేదీలు తెలిసిన మీరు కోర్టులో హాజరుకాలేదు. మీ యొక్క ప్రతివాదనలు దాఖలు చేయలేదు.
అందువల్ల పై వాదుల అభ్యర్థన మేరకు తేది:27.07.2023 నాడు IA.No. 432/2023 లో గౌరవ కోర్టువారు మీ హాజరు నిమిత్తం పత్రికా ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయుటకు అనుమతి ఇచ్చినారు.
అందువల్ల మీరు తేది:30.08.2023 నాడు ఉదయం 10.00 గం॥లకు పై కోర్టులో వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరై మీ యొక్క సాక్ష్యంతో కూడిన ప్రతివాదనలను దాఖలు చేయగలరు. లేని యెడల మీ పరోక్షంలో కోర్టువారు తగిన నిర్ణయం వెలువరించగలరని తెలియపర్చనైనది.
// BY ORDER OF HON'BLE COURT//
Sd/-
KEMA RAMDAS M.A.,LL.M.,
Advocate,Court Colony,
Ramannapet,Yadadri Bhongir Dist.
Cell:9866764591.
తేది:17.08.2023
రామన్నపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సూర్యాపేట గారి సమక్షంలో
O.S.No.92 OF 2021
Between:
1. నంద్యాల సువర్ణ
2. కొండేటి విమల ....వాదులు
మరియు
1.నంకెపెల్లి సుజాత
2. గుర్రం @ కొండకింది సులోచన
3.ఎల్క విజయ
4.గుర్రం వనజ
5.గుర్రం దీప్‌చంద్
6.వడ్డే దీప్తి
7.TO WHOM SO EVER IT MAY CONCERN ....ప్రతివాదులు
To,
01. గుర్రం వనజ భర్త: లేట్ రవీందర్‌రెడ్డి, వయస్సు:60 సం॥లు, వృత్తి: గృహిణి,నివాసం:కుడకుడ గ్రామం,సూర్యాపేట పట్టణం & జిల్లా. ....ప్రతివాది నెం.04
02.గుర్రం దీప్‌చంద్ తండ్రి: లేట్ రవీందర్ రెడ్డి,వయస్సు:40 సం॥లు, వృత్తి:ఐ.టి. ఉద్యోగి,నివాసం:కుడకుడ గ్రామం, సూర్యాపేట పట్టణం & జిల్లా. ...ప్రతివాది నెం.05
03. వడ్డే దీప్తి తండ్రి: లేట్ రవీందర్‌రెడ్డి, వయస్సు:38 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: కుడకుడ గ్రామం,సూర్యా పేట పట్టణం & జిల్లా. ....ప్రతివాది నెం.06
పై దావా మీతోపాటు ఇంకా కొందరిపైన వేయటం జరిగింది.కావున పై దావాలో ఎన్నిసార్లు సమన్లు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున పై దావా తేది:11.09.2023న మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గానీ పై వాయిదాకు పై కోర్టులో హాజరుకాగలరు.లేనిచో మీ పరోక్ష ములో కేసు తీర్మానించబడును.
(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
బొగాల నర్సింహ
న్యాయవాది,సూర్యాపేట.
సెల్: 9440374126.

CHANGE OF NAME
Puram Deepika H.No.3-77/1 Bagdayara Village, Bibinagar Mandal ,YADADRI BHONGIR DISTRICT-508126 ,T.S. changed my name as Korimilla Sravanthi for all purpose.

CHANGE OF NAME
I THALLAM BHARATH KUMAR S/o.Krishnamurthy,R/o.H.No.30-113/A/1/41,Mayuri Nagar, Miryala guda,Nalgonda Dist. Telangana State,Pin:508207,Have Changed My Name To THALLAM BHARATH (New Name) S/o.Thallam Krishna murthy.

PUBLIC NOTICE
All the public in general are hereby informed that one **Sri Gundeboina Gopi,S/o. Ramachandru ,R/o. Arvapally Village of Jajireddy gudem Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **SHRIRAM FINANCE LTD., NAKREKAL** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing door No. 3-94 (Assessment No. 388) to an extent of 181.30 Sq.Yards equivalent to 151.58 Sq.Meters situated at Arvapally Grampanchayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by:-
North: Plot of Orsu Sammaiah
South: Plot of Kumbham Lingaiah
East : 12 Feet Road
West : 12 Feet Road
M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road,
Suryapet Dist.
Cell:9848198660.

PUBLIC NOTICE
All the public in general are hereby informed that one **Smt. Mamidi Shobha, W/o.Ravinder, R/o.Arvapally Village of Jajireddygudem Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **SHRIRAM FINANCE LTD.,NAKREKAL** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing door No. 5-93 (Assessment No. 680) to an extent of 43.86 Sq.Yards equivalent to 36.67 Sq.Meters having RCC Plinth Area 576 Sft situated at Arvapally Grampanchayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by :-
North: Houses of Gunda Anjaiah and Gunda Shanker **South:** Road
East: House of Kanuku Narsaiah
West: Road
M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road,
Suryapet Dist.
Cell:9848198660.

20న ఉచిత మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఆగస్టు 20న ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవీఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ. నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేర్కొన్న జబ్బులు ఉన్నవారు ప్రస్తుతం వాడే మందులు, డాక్టర్ రాసిన స్లిప్పులు, పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9490098311 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 27వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు విగ్రహ ఆవిష్కరణకు తప్పనిసరిగా రావాలని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సమన్వయ మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌ను బుధవారం క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వ కలిసి సన్మానించారు. ఆయన వెంట గౌడ సంఘం జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ కన్వినర్ అనంతుల పెద్ద జంగయ్యగౌడ్, తక్కెళ్లపల్లి మాజీ ఎంపీటీసీ వందుల యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డికి రాజకీయ పరిణితి లేదు..సన్యాసమే బెటర్

- అబద్ధపు ఆరోపణలు తగదు
- గాలి మాటలతో కాంగ్రెస్ నేతలు ఎన్నాళ్లు మోసం చేస్తారు
- చిట్ చాట్‌లో శాసనమండలి చైర్మెన్ గుత్తా



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాజకీయ అసహనంతో కోమటిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి. సీనియర్ నేతగా చెప్పుకునే కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాజకీయ పరిణితి లేదు.. ఆయన రాజకీయ సన్యాసం పుచ్చుకుంటే బెటర్ అని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికార బలంతో కాంట్రాక్టర్లు పొందారంటూ తనపైన కోమటిరెడ్డి అబద్ధపు ఆరోణలు చేస్తున్నారు. తన వియ్యంకుడు మొదటి నుంచి కాంట్రాక్టర్. నిజాం కాలం నుండి వాళ్ళు కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. టెండర్లు వేస్తేనే గందమల్ల రిజర్వాయర్ కాంట్రాక్టు లభించింది. కాంగ్రెస్ పార్టీ తరుచూ తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది. గాలి మాటలతో ప్రజలను కాంగ్రెస్ నేతలు ఇంకా ఎంత కాలం మోసం చేస్తారన్నారు. పీసీసీ చీఫ్ ఒక మాట చెబితే వాటికి విరుద్ధంగా సీనియర్లు తలో వ్యాఖ్యలు చేస్తారు. కాంగ్రెస్ నేతల్లోనే ఐక్యత లేదు. వారికి అధికారం వస్తే రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారు. వీళ్లా ప్రజల బాగోగుల గురించి మాట్లాడేదని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా ఫలితం ఉండదని, ఏ హోదా ప్రజాప్రతినిధులైన సహనం, సమన్వయంతో పని చేయాలన్నారు. టికెట్ల ఆశావహులకు అస్సలు ఓపిక లేకుండా పోయింది. పదవులు ఆశించే వాళ్లంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారని ఆరోపించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో హైకమాండ్ నిర్ణయం ఎలా ఉన్నా తప పూర్తి సహకారం ఉంటుందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలో ప్రథమ స్థానంలో ఉంది. రుణమాఫీ ప్రక్రియ ఎన్నికల నోటిఫికేషన్‌లోపే పూర్తవుతుందని తెలిపారు.

మార్కెట్ పనులు సెప్టెంబర్ 5 లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కర్ణన్



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు సెప్టెంబర్ 5 లోగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు పరిశీలించారు. పెయింటింగ్ పనులు, ముందు ఎలివేషన్, టాయిలెట్‌లు, క్యాంటీన్ ఇతర పనులు అన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. చుట్టూ ప్రహరీ గోడ ఎత్తు పెంచి పెయింటింగ్, గేట్ ఏర్పాటు చేయాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం ఐటీ టవర్ పక్కన నుంచి పోతున్న డ్రెయిన్ ఇరు చోట్ల సుమారు 300 మీటర్ల వరకు రైలింగ్, ఫుట్ పాత్, చెట్లు, ఏర్పాటు చేయాలని, డ్రెయిన్ లోపల కంప చెట్లు తొలగించాలని, టవర్ భవనం పక్క వైపు రహదారి తర్వాత ఫుట్ పాత్, డ్రైన్ వరకు రైలింగ్ మధ్యన ల్యాండ్ స్కేప్, సీటింగ్, లైటింగ్, చెట్లు పెట్టి సుందరంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి, ప్రజారోగ్య శాఖ ఈఈ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సంపద వనాలు ప్లాంటేషన్ త్వరగా చేయాలి

నార్కట్‌పల్లి : సంపద వనాల ప్లాంటేషన్ త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ మండల పరిధిలోని కొండపాకగూడెంలో సంపద వనం ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతంలో భూమి చదును పనులు పరిశీలించారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడ గ్రామంలో కూడా సంపద వనంతో పాటు, కొండ పాకగూడెంలో రెండు ఎకరాల 30 గంటల భూమిలో సంపద వనాలు ఏర్పాటు చేయనున్నట్లు, వేప, అల్ల నేరేడు, పండ్ల మొక్కలను ప్లాంటేషన్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సంపద వనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ యాదగిరి, ఎఫ్ఆర్ఓ బాచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో పురుగు మందు పిచికారీ పరిశీలించిన కలెక్టర్

తొలుత షేరి బావిగూడెంలో శంకర్‌రెడ్డి అనే రైతు పొలంలో డ్రోన్ ద్వారా వరిపై పురుగు మందు పిచికారీ చేయడం, మార్గ మధ్యంలో కలెక్టర్ గమనించి రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక ఎకరానికి రూ.500 లు తీసుకుంటున్నట్లు, 5 నిమిషాలల్లో పని పూర్తి అవుతుందని, లేబర్ ద్వారా చేస్తే 600 చెల్లించాలి, సమయం గంట పడుతుందని తెలిపారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- రాజ్యసభ సభ్యులు లింగయ్యయాదవ్



నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని 300 మంది వృత్తిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. లక్ష విలువైన చెక్కులను జిల్లా కలెక్టర్ కర్ణన్‌తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కులవృత్తి చేస్తూ జీవితాన్ని సాగిస్తున్న వారికి భరోసా కల్పిస్తూ లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచన గతంలో ఏ ముఖ్యమంత్రికి రాలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఆగకుండా ఉండాలంటే అధికారంలో ఉన్న పార్టీనే మళ్లీ ఆదరించి మూడోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, తరాల బలరాం, బొప్పని స్వర్ణలత ఎంపీపీలు కొలను సునీత, కన్నెబోయిన జ్యోతి బలరాం, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

- జటిలమైన సమస్యలపై చర్చించేందుకే స్థాయి సంఘ సమావేశాలు
- జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామాల అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 1 నుండి 7 వరకు స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఒకటవ స్థాయి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అంతా అందుబాటులో ఉంటున్నారని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తున్నారన్నారు. జటిలమైన సమస్యలపై చర్చించేందుకు స్థాయి సంఘ సమావేశాలు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలోపు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు లేని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపిస్తున్నారు, కానీ ఉపాధ్యాయులు కొంతమంది వెళ్లడం లేదన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్తున్నారు కానీ గ్రామస్థాయిలో ఎల్సీ పేరుతో విద్యుత్ సమస్య ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ఫోన్ చేసినప్పుడు కాకుండా నిర్ణీత సమయంలో ఎల్సీ ఇచ్చి సమస్యలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు.

మూడవ స్థాయి సంఘ సమావేశం జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరుగు పెద్దులు అధ్యక్షతన నిర్వహించారు. ఐదవ స్థాయి సంఘం సమావేశం కంకణాల ప్రవీణ అధ్యక్షతన జరగగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లందరూ మంచి సేవలందిస్తున్నారని, శిశు విక్రయలు, బాల్యవివాహాలు జరగకుండా ముందే గుర్తించి ఆపాలన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరు చూడాలని కోరారు. బీఆర్ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్, తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వర్షానికి కొంత, బోర్ వాటర్‌కు కొంత నాట్లు వేస్తున్నారని, కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియడంలేదని, టైం ప్రకారం పగలు సమయంలో కరెంటు ఇచ్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జిల్లాలో ఉపాధ్యాయుల జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐసీ, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలో టీఎస్ యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు సభ్యత్వ క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పీఆర్సీపై వెంటనే కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్.భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కే.వెంకన్న, పూస నరసింహ, ఎం.రవి, నాగబాబు, యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో గీత కార్మిక సొసైటీలు, గౌడ సంఘం సభ్యులు, గౌడ ప్రజాప్రతినిధులు అందరూ కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 377 వ జయంతి ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహించాలని, బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాపన్నగౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు అన్ని గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి ఆదేశించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ 20వ వార్డులో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులను శానిటేషన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగించారు.

మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

వార్డ్ ఆఫీసర్లు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి ఆదేశించారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, మెక్మా సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తులు నాలుగు వేలకుపైగా వచ్చాయని ఏర్పాటు చేసిన బృందాలు వచ్చిన దరఖాస్తులను ఎంక్వయిరీ చేసి అర్హులు ఎవరో ఈనెల 20 లోగా నివేదిక ఇవ్వాలన్నారు. అనివార్య కారణాలవల్ల మున్సిపల్ వాహనాలు రావడం ఆలస్యం జరిగిన ప్రజలు గమనించి మున్సిపల్ వాహనాలకే చెత్తను అందివ్వాలని కోరారు. నీటిని ఉపయోగించుకుని అనంతరం నల్ల ను కట్టివేయాలని, స్వచ్ఛ సంరక్షణలో భాగంగా నల్లగొండ పట్టణ ప్రజలు నల్లగొండ మున్సిపల్ శాఖ పనితీరుపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా నల్లగొండ పట్టణానికి ర్యాంకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కాంట్రాక్టర్లు, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, మెక్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

'సామాజిక స్పృహ కలిగిన పరిశోధనలపై దృష్టి పెట్టాలి'



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగిన పరిశోధనలపై దృష్టి పెట్టి, పెంటెంట్ హక్కులు సాధించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల ఆచార్యులు ఆచార్య జీబీ రెడ్డి సూచించారు. గురువారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో మేధో సంపత్తి హక్కులపై విద్యార్థులకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి సంయుక్త సహకారంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వక్తలు ఐపీఆర్ అవసరతను వివరించారు. ఐపీఆర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల ఆచార్యులు ఆచార్య జీబీ రెడ్డి, టీ స్కాట్ ప్రతినిధి డాక్టర్ రాధికలు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య జీబీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమలో నిబిడీకృతమైన శక్తిని గుర్తించి సమాజ హితమైన పరిశోధనలకు పూనుకోవాలని సూచించారు. టిస్కాట్ ప్రతినిధి డాక్టర్ రాధిక తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, పథకలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణరావు, ఓఎస్‌డీ ఆచార్య అలవాల రవి, డాక్టర్ దోమలు రమేష్, ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, డాక్టర్ వై.ప్రశాంతి, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ జ్యోతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేదాకా పోరాటం'



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రెండవ ఏఎన్ఎంల ఉద్యోగాలు రెగ్యులర్ చేసేదాకా పోరాటం కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రెండవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె గురువారం రెండవ రోజు కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. గత16 ఏళ్లుగా రెండవ ఏఎన్ఎంలు పనిచేస్తున్నారన్నారు. వారి ఉద్యోగాలను బే షరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వీ. లెనిన్, జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, కార్యదర్శి నర్సమ్మ, పద్మ నాగమణి, వసంత, గాయత్రి, గీత సరిత, మమత, సునిత హరిత, సులోచన, మాధురి, శారద, పుష్ప, విజయలక్ష్మి, చెంద్రకల, మమత, ఉమాదేవి, స్వప్న రజిత, భారతి, సుప్రియ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు కనీస వేతనం ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాస్టర్లకు కనీస వేతనం ఇవ్వాలని పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్యనాయక్ మాట్లాడుతూ పాస్టర్లకు కనీస వేతనం 10వేలు ఇవ్వాలన్నారు. క్రైస్తవ వివాహ లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు. చర్చిల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని, నిధులు కూడా మంజూరు చేయాలని, 5 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రామబాయ్, సైదులు, సిహెచ్ జనార్ధన్, సుధారాణి, ఎల్లమ్మ రాములమ్మ పంతులు, శంకర్, లచ్చిరాం, అశోక్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలం వీర్లపాలెంకి చెందిన రమావత్ వెంకటేశ్వర్లు, దామరచర్ల గ్రామానికి చెందిన షేక్ నస్రీన్, మిర్యాలగూడ పట్టణానికి చెందిన పద్మ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకునిరాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చికిత్స నిమిత్తం సీఎం సహయనిధి మంజూరు చేయించారు. వెంకటేశ్వర్లు 2,50 లక్షలు, షేక్ నస్రీన్ 1లక్ష, పద్మ 1 లక్ష రూపాయలను ఎల్ఓసీ ద్వారా బాధితులకు మంజూరు చేయించారు. ఆఎల్ఓసీలను హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం వారి కుటుంబ సభ్యులకు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం వినుకొండ గ్రామానికి చెందిన జల సునీతకు సహాయ నిధి నుండి మంజూరైన రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చల్ల కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మండలాపురం చెక్ డ్యామ్‌కు రూ. 6.03 కోట్లు మంజూరు

నకిరేకల్ మండలంలోని మండలాపురం చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.6.03 కోట్లు మంజూరయినట్లు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చెక్ డ్యాంల నిర్మాణనికి ప్రతిపాదనలు పంపగా తాజాగా మండలాపురం గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభిస్తామని పేర్కోన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ డిప్యూటేషన్‌పై చర్యలు

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలంలో అక్రమ డిప్యూటేషన్ పై గురువారం నవతెలంగాణాలో వచ్చిన కథనానికి విద్యాధికారులు స్పందించారు. అక్రమ డిప్యూటేషన్‌లపై చర్యలు తీసుకున్న విధంగా మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన వారందరూ తిరిగి యథా స్థానానికి రావాలని ఆదేశించారు. నవతెలంగాణలో వచ్చిన కథనం మండల వ్యాప్తంగా సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరిగింది.

అక్రమ డిప్యూటేషన్ల చేస్తున్న వారిని డిస్మిస్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



నవతెలంగాణ-చండూర్

నల్లగొండ జిల్లాలో టీచర్ల అక్రమ డిప్యూటేషన్ల చేస్తున్న డీఈవోను డిస్మిస్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చండూరు డాన్ బోస్కోకళాశాల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చండూరు మండలం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉండి టీచర్ల అవసరం ఆ పాఠశాల సబ్జెక్టు సంబంధించిన టీచర్ అవసరం ఉన్నప్పటికీ కొంత మంది వ్యక్తి గత స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బులు తీసుకుని విద్యార్థుల చదువులను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ సంపాదన కోసం ఎంఈఓ, డీఈఓలు పాల్పడుతున్నారన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సర్దుబాటుకు ప్రభుత్వం వీలు కల్పించిదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక పాఠశాల నుండి ఉపాధ్యాయుల డిప్యూటేషన్ చేయాలంటే ఆ కాంప్లెక్స్ పరిధి, మండల పరిధిలోని పాఠశాల లకు మాత్రమే చేయాలన్నారు. ఈ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా డిప్యూటేషన్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని లేనీ పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అందోళనలకు పిలుపునిస్తానమని హెచ్చరించారు. ఈ సమావేశం తరుణ్ రవి, కృష్ణ, రమేష్, రవిందర్, జగదీశ్, సాయి సంపత్, అంజి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE MVACT CUM XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT:HYDERABAD
MVOP. NO. 2278 OF 2019
BETWEEN:
GHOUSE KHAN ....Petitioner
AND
G VENKATA GANDHI & OTHERS ....Respondents
TO,
Shalu Basha Shaik S/o Hussain Saheb, Aged: Major, Occ: Driver, 234 KLR Avenue Township, Near Kodad, Suryapet Komarabanda, District, Telangana.
...Respondent No.3
Please take notice that, the above named petitioner has filed the above said the aganst you and your owner of vehicle bearing No. AP 16 TE 6589 claiming compensation for the injuries sustained to him under MVACT.
The above said case is posted to 04/09/2023 at 10-30 AM for your appearance. Hence yOu are hereby directed to appear before this Hon'ble Court on specified date and time either-on person or through an advocate duly authorized, failing which the case will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
A. RAVINDER REDDY
ADVOCATE
H.NO.4-12-25/1, ROAD NO.2
ARUNODAYANAGAR,
BHAGYALATHA,

PUBLIC NOTICE
PUBLIC NOTICE The General Public is hereby informed that our client. M/s. soraM Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, Sri Bairagani Nagaraju, SR). Anjaneyulu, aged about 30 years, Occupation: Business, Rio. H.No.4-203, Indira Nagar, Yadagirigutta Town and Mandal, Yadadri-Bhuvanagiri District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:-All that the House bearing Municipal No.4-202, vide PTIN No.125910 1475, admeasuring an area of 168 square yards or its equivalent to 140.88 square meters, with RCC Roof plinth area 622.75 square feet, Situated at Gundlapally Village, now under Yadagirigutta Municipality, Yadagirigutta Mandal and SRO, Yadadri-Bhuvanagiri District and bounded by:-North : Plot of M. Narsimha, South : Padmashali Sangham Compound Wall, East : 20" Wide Road, West : House of Bairagani Anjaneyulu, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.
M.VANAMA RAJU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : BHONGIR
I.A No.01 OF 2022
IN
O.S NO. 14 OF 2018
Between:-
Gosukonda Manjula & others ...Petitioners/Plaintiffs
AND
Varala Somaiah & others ...Respdts/Defdts 1-3
Pailla Narsireddy & 40 others ...Respdts/proposed Defts No.4-39
To,
1. Sri Kona Mallesham, S/o. Kona Somaiah, aged about 41 years, Occ: Agriculture, R/o. H.No.28-675, vidya Nagar, Miryalguda, Nalgonda District- 508207. (Respondent No.27)
2. Kona Vijaya, W/o. Kona Mallesham, aged about 41 years, Occ: Housewife, R/o. 28-675, Vidya Nagar, Miryalguda, Nalgonda District-508207 (Respondent No.28)
Please take notice that the petitioner/plaintiff has filed the above suit for partition and separate position of suit A & B schedule properties against the defendants therein. The petitioner/plaintiff had also filed an application in I.A.No. 01 of 2022 under Order I rule 10 r/w section 28 of C.R.P & r/w section 151 of CPC to implead you in the main suit. The said application is posted on 31-08-2023 for your appearance and reply, if any. Therefore you are hereby directed to appear either in person or through duly instructed agent/pleader on the said date at 10.30 A.M. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.
All that piece and parcel of land bearing
SCHEDULE OF PROPERTY-A

SNo.Sy.No	Extent Ac.Gts	Nature	Situated
1. 469/ఆ	0-33	Dry	Mothkur Village & Mandal, Yadadri Bhongir District.
2.585/అ	1-36	-do-	-do-
3.586/ఇ1	1-04	-do-	-do-
4.586/ఇ2	0-19	-do-	
Total	Ac.4-12 Gts.		

Boundaries for Sy.No.585/అ & 586/ఇ1, North : Agriculture land of Pulipati Laxminarayana, South : Agriculture land of Varala Ramulu & others, East : Agriculture land of Defendant No.1 & others, West : Agriculture land of Julle Venkanna
Boundaries for Sy.No.469/ఆ & 586/ఇ2
North : road, South : Agriculture land of B. Ailaiah, East : Agriculture land of Varala Sathaiah, West : Agriculture land of Varala Veeraiah
SCHEDULE OF PROPERTY-B
House bearing No.8-252, situated at Mothkur village&mandal, Yadadri Bhongir District, bounded by:
North : House of Varala Veeraiah
South : House of Varala Uppalaiah now Varala Sathaiah
East : House of Varala Sathaiah
West : road
// BY ORDER OF THE COURT //
MATTAPALLY SRINIVAS
ADVOCATE
H.No. 2-3-930, Road No. 2, Arunodaya Nagar colony, Nagole, Hyderabad - 068.
Cell: 9848804811
Counsel for petitioner/ Plaintiff



ఎంపీపీ అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు స్టే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మానం కోరుతూ ఐదుగురు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పత్రంపై సంతకాలు చేసి హుజూర్ నగర్ ఆర్డీవోకు అందజేశారు.అనంతరం ఆర్డీఓ జూలై 25న ఎంపీపీకి నోటీస్ ఇచ్చి ఆగస్టు 19న అవిశ్వాసం పెట్టడానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు.జూలై 27న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అవిశ్వాస సమావేశం నిలిపివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు రిట్ పిటిషన్ డబ్ల్యూ పి నెంబర్ 20 178 /2023న అవిశ్వాసం ప్రత్యేక సమావేశాన్ని నిలిపివేయాలని హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఆర్డీఓ ఎంపీపీకి నోటీసు ద్వారా తెలియజేశారు.

హుజూర్‌నగర్‌కు ఐటీఐ కళాశాల మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ ప్రజలు, విద్యార్థుల చిరకాల వాంఛ అయినఐటీఐ కళాశాలను మంజూరు చేయించానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కళాశాల ఏర్పాటు వల్ల కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.కళాశాలకు సంబంధించి ఐదు రెగ్యులర్,17 అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ ఇప్పించి అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ జీవోను కూడా విడుదలచేయించామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో ఏకైక గురుకుల పాఠశాలను హుజూర్‌నగర్‌కు తీసుకొచ్చానని, అదేవిధంగా ఈఎస్ఐ ఆస్పత్రిఏర్పాటు, పల్లె బస్తీ దవాఖాన ప్రారంభం, 12 గురుకుల పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయించామని పేర్కొన్నారు.

సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సాగర్ ఎడమ కాలువ ద్వారానీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో వానాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తుందన్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలో బోరు, బావుల కింద నాట్లు పూర్తయి రోజులు గడుస్తున్నా వరిపొలాలకు సాగు నీటిని విడుదల చేయకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నాగార్జునసాగర్ ఎడమకాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.గతంలో 480 అడుగులు నీరు ఉన్నప్పుడు సాగునీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 518 అడుగుల మేర నీరు ఉన్నప్పటికీ విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం సాగుకు నీటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు.వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

పురాతన నిర్మాణాల రక్షణకు కృషి

- అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



చరిత్ర కలిగిన పురాతన నిర్మాణాలు కట్టడాల పరిరక్షణ కోసం ప్రభుత్వపరంగా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ ప్రియాంక తెలిపారు.గురువారం మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలోని కోనేరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.కోనేరు అభివృద్ధి కోసం ఉన్నతాధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మండలకేంద్రంలోని వీధుల వెంట చెత్తాచెదారం ఉండడంతో స్థానిక పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం దాచారంలోని వననర్సరీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి,సర్పంచ్ తంగెళ్ళ వీరారెడ్డి, ఎంపీటీసీ మిర్యాలవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ మన్సూర్‌నాయక్, ఏపీవో ఈశ్వర్,బ్రహ్మం, మిరియాల శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో మిషన్ భగీరథ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలను జీవో నెంబర్ 60 ప్రకారం పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల నవీన్, గంటా నాగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కలెక్టరేట్ ముందు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ ఎస్ .వెంకట్రావు వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఆయన వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కునుకుంట్లసైదులు,తెలంగాణప్రగతిశీలమిషన్ భగీరథ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ నాయకులు మొగుళ్ల గోపాల్,అభిషేక్, వెంకన్న, నారాయణ,శ్రీనివాస్,సైదులు,ఉప్పలయ్య,గంట రామకృష్ణ,సిసింద్రీ,కుశవలరెడ్డి,గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా గాంధీ సినిమా

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో జాతిపిత మహాత్మాగాంధీ సినిమా విద్యార్థులకు ఉచితంగా చూసేందుకు అవకాశం కల్పించామని కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర అలాగే మహనీయులు జీవిత చరిత్రలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సినిమాను ప్రతి విద్యార్థి తప్పక చూసేలా ఈ నెల 14 నుండి 24 వరకు అవకాశం కల్పించామన్నారు.సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నాలుగో రోజు సూర్యాపేట అలంకార్‌లో 225 మంది, నవ్య 350విద్యార్థులు, తేజ 280, కోదాడ రంగాలో 100 మంది, సాయి కృష్ణ 400, శ్రీ వెంకటేశ్వర 455, శ్రీనివాస 322, నేరేడు చర్ల లో ని వెంకట రామ 315 మంది, హుజూర్‌నగర్ శ్రీనివాస 325 మంది అలాగే తిరుమలగిరి మల్లీశ్వరిలో 150 మంది మొత్తం 2922 మంది విద్యార్థులు మంది వీక్షించారని తెలిపారు. జిల్లాలో వివిధ థియేటర్‌లలో నిర్దేశించిన విదంగా ఉచితంగా సినిమా ప్రదర్శించ బడునని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అలాగే సాధారణ ప్రజలు కూడా వీక్షించవచ్చన్నారు.

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



సాగర్ ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు దుగ్గిబ్రహ్మం డిమాండ్ చేశారు.హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం రైతుసంఘం అధ్వర్యంలో రైతులతో కలిసి నారుమళ్లను పరిశీలించి మాట్లాడారు.వానాకాలం సీజన్ ఆరంభమై రెండునెలలవుతున్నా సాగర్ ఆయకట్టు పరిధిలో సాగుకు నీటిని ఇంతవరకు విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత ప్రభుత్వాలు 480 అడుగుల నీరు ఉన్నప్పుడు సాగునీటిని విడుదల చేశాయన్నారు.ప్రస్తుతం 518 అడుగులు ఉన్నా విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సాగునీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు రేపాకుల వెంకన్న, దేవరం పురుషోత్తంరెడ్డి, పుల్లారెడ్డి, పింగళి వెంకట్‌రెడ్డి,ప్రసాద్, రవీందర్‌రెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

నవతెలంగాణ-నాగారం

గృహలక్ష్మి పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించి, అర్హులైన పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు.గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికి వెంటనే కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుడపూరి వెంకటేశ్వర్లు, తీగల వెంకన్న, కండె భిక్షం, మహేందర్, పద్మ స్వరూప, అంజయ్య యాదమ్మ, సైదులు, రాములు, శ్రీను, మంజుల, సైదమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు కమటం రాజు, కమటం రవి, నర్సింగశోభన్, సుమన్, సైదులు, లక్ష్మయ్య, నగేశ్, సంతోష్, ఎండీ.గౌస్, శ్రీకర్,యాకుబ్, సోములు, చెన్నమల్లు, శ్రీరాములు, తుంగ అలివేల, తుంగవెంకన్న, కమటంపూలమ్మ వారితో పాటు 150 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూల్ నాలుగవ అదనపు జిల్లా జడ్జిగారి

కోర్టు

M.V.O.P.No; 413 / 2021

లింగాల లక్ష్మీదేవి వగైరా

......అర్జీదారులు

మరియు

ఓం సింగ్ వగైరా

....రెస్పాండెంట్లు

6వ రెస్పాండెంటుకు నోటీసులు

6.సుమిత్ర ఎజెన్సిస్ S/o జె.శ్రీదర్ రెడ్డి.హిందు మెజర్ R/o.H.No.4-54/11/1,గుడిబండ రోడ్.కొదాడ,నల్లగొండ జిల్లా.తెలంగాణ రాష్ట్రము.-508206

(ప్రస్తుత ఓనర్ TS-29-T-2831)

పై నంబరు MVOP లో L.రత్నము @ఎనురత్నము అను నతడు రొడ్డుప్రమాదములో చనిపోయినందున అతనికి నష్టపరిహారము రూ,15,00,000/-లు ఇప్పించమని ఇందు పైన అర్జీదాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారము వడ్డీతో మరియు కొర్టు ఖర్చులు ఇప్పించమని కొరుతు అర్జీ దాఖలు చేసినారు.ఇందులో 6వ రెస్పాండెంటు అయిన మీకు ఆ క్షేపనులు వున్న యెడల 14- 09-2023వ తేది ఉదయం.10-30 గంటలకు పై కొర్టులో మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొవలెను.లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును. ఇందు మూలంగా తెలియజేడమైనది.

కొర్టు వారి ఉత్తర్వుల మెరకు.

U. విజయ భాస్కర్

అర్జీదారులతరపు న్యాయవాది

కర్నూలు

సెల్ నెం.;9440047217



భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని ధర్మాపురం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నెమ్మాది లక్ష్మమ్మకు చెందిన 36 గుంటల పట్టాభుమిని భూమి హద్దులు చెడగొట్టి అక్రమంగా ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.గురువారం గ్రామంలోని సర్వేనెంబర్ 409లోని వ్యవసాయ భూమిని ఆ పార్టీ ప్రతినిధి బృందం కోట గోపి, వీరబోయిన రవి, చినపంగి నర్సయ్యలతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికార, ఆర్థిక బలం చూసికొని పట్టాదారునిపై నెమ్మాది లక్ష్మయ్య దౌర్జన్యానికి ఆజ్యం పోస్తున్నాడని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య, రమణయ్య, రామకృష్ణ, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన అభ్యర్థులకు డ్రా పద్ధతిన శాఖల కేటాయింపు

- కలెక్టర్ వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



కారుణ్య నియామకాల్లో అర్హులైన వారికి లాటరీ పద్ధతిన శాఖల కేటాయింపు చేయడం జరిగిందని కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు.వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన అభ్యర్థులకు గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్లకు కేటాయింపులు చేశామన్నారు.మొత్తం 34 అభ్యర్థులకు గాను 32 మందికి కేటాయింపులు చేసి అందులో 30 మందికి జూనియర్ అసిస్టెంట్లుగా, ఇద్దరికి ఆఫీస్ సబార్డినేట్లుగా శాఖల కేటాయింపు చేశామన్నారు.వివిధ శాఖల కేటాయింపులు చేసిన అభ్యర్థులకు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా నేడు నియామకపత్రాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి, అదనపుకలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్.ప్రియాంక, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంత్‌చారి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ అన్నారు.గురువారం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంత్‌చారి విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అపారమైన మేధాశక్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దిశా - దశ నిర్దేశం చేసి జీవితాన్ని ఉద్యమానికి త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. మలిదశ ఉద్యమంలో జీవితాన్ని అగ్నికి ఆహుతి చేసి ఉద్యమం ఎగిసిపడే విధంగా ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి, విశ్వకర్మ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, విశ్వకర్మ నాయకులు అనిల్, రేవూరి వెంకటాచారి,నర్సింహాచారి, వీరభద్రాచారి, తిరుపతాచారి, సత్యనారాయణ, సత్యం, వీరాచారి, పుల్లాచారి, అనంతచారి, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు వెంపటి మధు, సత్యబాబు, చల్ల ప్రకాష్, కౌన్సిలర్లు కోట మధు, మైస రమేష్, గుండెల సూర్యనారాయణ, కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంధంపాండు, పిట్టల భాగ్యమా, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ సెల్‌టవరెక్కిన వికలాంగుడు



నవతెలంగాణ-కోదాడరూరల్

భూ వివాదంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ ఓ వికలాంగుడు సెలటవరెక్కిన సంఘటన నడిగూడెం మండలకేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. నడిగూడెం మండలకేంద్రానికి చెందిన, వికలాంగుడు నాగరాజు మాట్లాడుతూ తనకు రావాల్సిన భూమిని మరొక వ్యక్తి సాగు చేస్తున్నాడని న్యాయం చేయాలని పూర్తిస్థాయిలో విచారణ చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చినా పట్టించుకో లేదన్నారు.న్యాయం జరగకపోతే సెల్ టవర్‌ను ఎక్కిదూకి చనిపోతానంటూ గట్టిగా అరుస్తూ నిరసన వ్యక్తం చేశాడు.అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నన్ను పట్టించుకోవడం లేదని నా సమస్య పరిష్కారం కావాలని, ఈవిషయమై తహసీల్దార్ తనకు హామీ ఇస్తేనే టవర్ దిగుతానని భీష్మించి కూర్చున్నాడు. ఎట్టకేలకు పోలీసులు నాగరాజును ఒప్పించి సెల్ టవర్ దిగేలా చేశారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.గడప గడపకు కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 16వ వార్డు శ్రీనగర్‌కాలనీలో వార్డు ఇన్‌చార్జి పగిళ్ళ శరత్ ,సాజిద్‌ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తొమ్మిదిన్నరేండ్లుగా సీఎం కేసీఆర్ దళితులను, గిరిజనులను,మైనార్టీలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు.గతంలో తమ ప్రభుత్వహయాంలో సూర్యా పేట నియోజకవర్గంలో 25 వేల గృహాలు మంజూరు చేయించి 20 వేల గృహాలు నిర్మించి ఇచ్చామన్నారు.కానీ మంత్రి జగదీశ్‌రెడ్డి తొమ్మిదిన్నరేండ్లలో 500 డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించడానికి నానా ఇబ్బందులు పడుతున్నాడని ఆరోపించారు.ప్రజలు వాస్తవాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కుష్టు వ్యాధి నివారణకు వ్యాధిగ్రస్తులకు గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ పారామెడికల్ అధికారి మాతంగి సురేష్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో వ్యాధిగ్రస్తులకు గుర్తింపు ఇంటింటి సర్వేను పరిశీలించి మాట్లాడారు.ఆశా కార్యకర్తలు ఈనెల 31 వరకు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు.చర్మంపై స్పర్శ లేక రాగి మచ్చలు ఉన్న వారిని గుర్తించాలన్నారు.మండల ప్రజలు ఆశాకార్యకర్తలకు సహకరించాలన్నారు వ్యాధి సకాలంలో గుర్తించినట్లయితే అంగ వైకల్యం రాకుండా కాపాడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశావర్కర్స్ నిర్మల, నాగేంద్ర, ఇందిర పాల్గొన్నారు.

గ్రామాలు,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామాలు,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పట్టణంలోని 18 వార్డులో రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం 20 వార్డులో పర్యటించి చేపట్టాల్సిన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. పట్టణాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి,కౌన్సిలర్లు కర్రి శివసుబ్బారావు, బెజవాడ శిరీష శ్రవణ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, నాయకులు వెంపటి మధుసూదన్, పుప్పాల వీరబాబు, కాళిదాస్ వెంకటరత్నం, మాధవి, ఉపేందర్, కంబాల రంగా, వెంకటేశ్వర్లు, ఓరుగంటి శ్రీను,మల్లు జగన్నాథ్‌రెడ్డి, లలిత పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలు ప్రతిపక్షాలకు కనబడడం లేదా?

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాలేశ్వరం జలాలు 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని చివరి గ్రామాలైన గాజులమల్కాపురం, చిన్నగారకుంట, పెద్ద గారకుంటల వరకు పుష్కలంగా సాగుకు నీరందుతుంటే ప్రతిపక్షాలకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. మండలంలోని గాజుల మల్కాపురం వద్ద కాళేశ్వరం జలాలను ఆ పార్టీ జిల్లా నాయకులు మామిడి అంజయ్యతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలమల్లు రవియాదవ్, ఒగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దురాచారాలపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని దూపహాడ్‌లో సామాజిక దురాచారాలపై గడ్డిపల్లి కేవీకేలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న సామాజిక(గృహ) విజ్ఞాన కళాశాల విద్యార్థినులు గురువారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, గృహహింస, మద్యపానం వంటి విషయాలపై పోస్టర్లు, చార్టులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు శార్వాణి, భాగ్యశ్రీ, దివ్య, వైష్ణవి, శ్వేత, మనోజ్ఞ, పుష్ప, దీపికరెడ్డి, శివాని, ప్రజలు శ్రీనివాస్,సూర్య నారాయణ, రవీందర్, సెదాబి,విజయలక్ష్మి, సరిత, పద్మ, సుజాత, భారతి, కవిత తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలం నుండి ఉత్తమ అధికారులుగా అవార్డు పొందుకున్న ఏపీవో రవి, ఏవో కృష్ణ సందీప్ లను మండల అధికారులు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, ఈసీ ఏకస్వామి, టీఏలు అనూష, బుచ్చన్న, రాంకుమార్, సువర్ణటైపిస్టు సరోజ, కార్యదర్శులు జానయ్య, సతీష్, శివకుమార్, రాజేష్ పాల్గొన్నారు.



నేటితరానికి ఆదర్శప్రాయుడు విలియం కేరి

నవతెలంగాణ-కోదాడరూరల్

నేటి తరానికి విలియం కేరి ఆదర్శప్రాయుడని రెవరెండ్ డాక్టర్ వి.యేసయ్య పాస్టర్ అన్నారు.గురువారం పట్టణంలో నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రిస్టియన్ మిషనరీ సంఘ సంస్కర్త డాక్టర్ విలియం కేరి 262వ జయంతి నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ విలియం కేరి యవ్వన ప్రాయంలో ఇంగ్లాండ్ దేశం నుండి క్రైస్తవ మిషనరీ గా ఇండియాలో అడుగుపెట్టి ఇండియాలోని 42 భాషలను నేర్చుకుని 40 భాషల్లో బైబిల్ ను తర్జుమా చేసి అందరి చేతుల్లో పరిశుద్ధ గ్రంథాన్ని మహాజ్ఞాని దైవదూత విలియం కేరి అన్నారు.అంతేకాకుండా సతీసహగమనం నిర్మూలన కొరకు డాక్టర్ రాజారామ్ మోహన్‌రావుతో కలిసి పనిచేశారన్నారు.నేటి తరానికి వారి రచనలు వారి సమయస్ఫూర్తి సామాజిక సేవ ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య, పాల్, చారి, చిలుకూరు అబ్రహం, ప్రభుదాస్,రిటైర్డ్ టీచర్ సుందర్‌రావు, కిరణ్,సునీత,మేరాబీ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌ను అడ్డుకుంటాం

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎంకేసీఆర్‌ను అడ్డుకుంటామని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలునాయక్ పేర్కొన్నారు.గురువారం మండలపరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ క్రాస్‌రోడ్డు వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు.9ఏండ్ల నుండి గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్,ఫీజురీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ఉన్నత చదువులకు వెళ్లలేక నష్టపోతున్నారన్నారు.రాష్ట్రంలోని గిరిజన గురుకులపాఠశాలలో మౌలిక వసతులు లేక బాలికలకు బాత్రూమ్ లేక తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.మంత్రి జగదీశ్‌రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలోని కొన్ని తండాలకు బీటీ రోడ్లు వచ్చాయని హడావుడి చేసి మోసం చేస్తున్నారన్నారు.ఏ ఒక్క తండాకు కూడా రోడ్లు వేయని మంత్రిని రానున్న ఎన్నికలో ఇంటికి పంపడం ఖాయమన్నారు.కలెక్టరేట్ ఆఫీసుకు శ్రీకాంతాచారి పేరును నామకరణం చేయాలని కోరారు.ఈ సమావేశంలో లంబాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు బానోత్ హరీశ్‌నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నర్సింహనాయక్, మండలఅధ్యక్షులు సేవ్లానాయక్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావు మృతి పత్రికారంగానికి తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రముఖ జర్నలిస్టు,సీనియర్ సంపాదకుడు కృష్ణారావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటని హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తూముల వెంకటేశ్వర్లు,టీవీఎల్, నాయకులు దాచేపల్లి దయాకర్‌రెడ్డి అన్నారు.ఆయన మృతి పట్ల గురువారం సంతాపం తెలిపారు. కృష్ణారావు 40 ఏండ్లుగా పత్రికారంగానికి విశేషకృషి చేశారన్నారు. రాజకీయ విశ్లేషణలతో పాటు సామాజిక విశ్లేషణలు చేశారన్నారు.పలు రాజకీయ చర్చలలో పాల్గొన్నారని, మేధావిగాను ప్రజా సమస్యలపై తనదైన ముద్ర వేశారని తెలిపారు.ఆయన కుటుంబసభ్యులకు పట్టణంలోని పలువురు జర్నలిస్టులు సంతాపం తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-అనంతగిరి

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.గురువారం మన ఊరు మన కాంగ్రెస్‌లో భాగంగా మండలంలోని కృష్ణాపురం,పాలవరం, పాలారంతండా, చనుపల్లి,అమీనాబాద్ గ్రామాలలో పర్యటించి ప్రజలను నేరుగా కలిసి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వేడుకలు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఈనెల 18న ఉదయం 11గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేడుకలకు బీసీకుల సంఘ నాయకులు, ప్రజలు, అధికారులు, అనధికారులు హాజరు కావాలని కోరారు.

కొనసాగుతున్న మండల దీక్షలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

వేములకొండను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష గురువారం 391వ రోజు కొనసాగింది. మండలానికి కావలసిన అన్ని వసతులు, అర్హతలు ఉన్న వేములకొండ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనాల జీవోలను సవరించి విడుదల చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుభూపాల్

నవతెలంగాణ - భువనగిరి



వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం ల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు నుండి నేటికి 73 షెడ్యూల్ పరిశ్రమలలో జీవోలను సవరించలేదన్నారు. పాత జీవోలు నేడు అమలవుతున్నాయన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా జీవోలను సవరించి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం పోరుబాటపడుతుందని తెలియజేశారు. ఇప్పటికే 36 రోజులకు పైగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేశారని ప్రభుత్వం హామీ ఇచ్చి విరమించిందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం యూనియన్ నాయకత్వంతో చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ,బోడ భాగ్య ,సుబ్బూరి సత్యనారాయణ, సిల్వేరు రమా కుమారి ,జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, పోతరాజు జహంగీర్, కొంగరి మారయ్య , మొరిగాడి రమేష్, గడ్డం వెంకటేష్ జిల్లా నాయకులు తూటి వెంకటేష్, కూరెల్ల నరసింహ, శ్రీను పాల్గొన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాడీవేడిగా జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ టీటీడీ కల్యాణ మండపం పై అవగాహన లేకుండా పూర్తి సమాచారం తెలుసుకోకుండా కొంతమంది దుష్ప్రచారం చేయడం మత రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. అసలు టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటయ్యింది తనహయాంలోనని తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపం అభివృద్ధికి 100శాతం కట్టుబడి ఉన్నామన్నారు. చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఎనిమిదవ అంశాన్ని మొదటి అంశంగా చర్చించామని టిటిడి కళ్యాణ మండపం అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పూర్తిస్థాయి పర్యవేక్షణలో ఉంచి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.పట్టణం లోని వివిధ వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు చేయాల్సిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్లను ఆగౌరపరచడంపై పాలకవర్గాన్ని నిలదీశారు. హెచ్ఎండిఏ, టియుఎఫ్ఐడిసి , ఎస్‌డిఎఫ్ఎఫ్, 15వ ఫైనాన్స్ నిధులు సాధారణ నిధులతో జరుగుతున్న పనుల వద్ద మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లకు గాని కనీస సమాచారం లేకుండా కేవలం బీఆర్ఎస్ నాయకులు , కొందరు కౌన్సిలర్లకు మాత్రమే సమాచారం ఇచ్చి నిర్వహించడం కౌన్సిలర్లను అధికారులను అవమానించడమేనన్నారు. జరిగిన తప్పులకు వెంటనే సమాధానం చెప్పి భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య కౌన్సిలర్లు అవి కిరణ్ కుమార్, రేపాక నరసింహ కైరంకొండ వెంకటేష్, వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, పడిగల రేణుకా ప్రదీప్, ,కోళ్ల దుర్గభవాని గంగాధర్ ,ఎండి నాజిమా సలావుద్దీన్, తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ హర్షణీయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రైతు రుణమాఫీ చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు జుకంటి ఉప్పలయ్య హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం గెస్ట్ హౌస్ ఆవరణలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగన్న రోజుల నుండి , వ్యవసాయం పండగనే రోజులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు బకాజిక్కి పోయాడని, అప్పుల పాలయ్యారని ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పేర్కొన్నారు. రైతులకు రైతుబంధు రైతు బీమా నాణ్యమైన ఉచిత 24 గంటల విద్యుత్తు ఇస్తూ ఉన్న ఘనత దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందన్నారు. ఎరువులు, విత్తనాలు రైతులకు ఇప్పుడు సకాలంలో అందుతున్నాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ది రైతునే రాజ్యం చేయాల్సి చేయాలన్న సంకల్పం కలిగి ఉన్నాడన్నారు. ఈ సమావేశంలో రైతులు నందు ఐలయ్య శ్రీనివాసు, బిక్షపతి , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్ర జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా కుమారస్వామి ,బాలకిషన్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



గోపాలమిత్ర జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా శిఖలాం కుమారస్వామి షర్తు బాలకృష్ణ ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 1530 మంది పనిచేస్తున్నారు.గోపాల మిత్రుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం సిరిసిల్లలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం మొత్తంగా 900 మంది హాజరయ్యి నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మోటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన శికిలం. కుమార స్వామి,రాజపేట మండలానికి చెందిన సట్టు.బాలకిషన్ గోపాల మిత్రల రాష్ట్ర జేఏసీ సభ్యులుగా మారబోయిన రవీందర్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన కందుల గోవర్ధన్ కూతురు అనారోగ్యం బాగోలేకపోవడంతో వారి హాస్పిటల్ ఖర్చులకోసం 40,000 సీఎం రిలీఫ్ చెక్కు రావడంతో పీఏసీఎస్ చైర్మెన్ మల్లేశం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి ,వార్డు సభ్యులు సుధ గారి సువర్ణ ,బోడ విజయ్ సీనియర్ నాయకులు మొగలగాని నర్సింలు ,కస గల చంద్రయ్య, సోములు , స్వామి ,ప్రభాకర్ ,రాములు ,వెంకటేష్, బాలయ్య బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

టప్రా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా


నవతెలంగాణ -భువనగిరిరూరల్



పెన్షన్ పెంచాలని , సుప్రీంకోర్టు ఉత్తర్వులను కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓ నాగేశ్వరా చారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు , జిల్లా గౌరవ సలహాదారు పోలీ శంకర్ రెడ్డి , జిల్లా కోశాధికారి ఎమగని బుగ్గయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాలేశ్వర్, జానీ మొయినుద్దీన్, సత్తయ్య లక్ష్మీనారాయణ ,జగన్మోహన్, రామ నర్సయ్య, యాదగిరి, బిక్షపతి పాల్గొన్నారు.

దళితయూత్ అధ్యక్షునిగా సురేష్

నవ తెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్లో దళిత యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. దళిత యూత్ కార్యవర్గం కోసం జరిగిన ఎన్నికల్లో జంగ సురేష్ 45 ఓట్ల మెజార్టీతో అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా గడ్డం స్వామి, ప్రధానకార్యదర్శిగా దాసరిమత్స్యగిరి, కోశాధికారిగా జిట్ట సాయికుమార్, ప్రచార కార్యదర్శిగా బచ్చలకూరి సాగర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు మురళి, లక్ష్మయ్య, సోమయ్య, రమేష్, సైదులు, సోమనర్సయ్య, మధు, శ్రీను, నరేష్, కనకయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకం అభినందనీయం

నవతెలంగాణ -రామన్నపేట

బీసీ కుల వృత్తులకు బీసీ బందు పేరుతో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించడం కేసీఆర్ చేసిన ఆలోచన అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంతటి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని బోగారం గ్రామంలో ఇద్దరు బీసీలకు మంజూరైన లక్ష రూపాయల చెక్కులను బొడ్డుపల్లి రాజు, కడారి మల్లేశం లకు లబ్దిదారులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన క్యాంప్ కార్యాలయంలో అందజేశా రు. అనంతరం అంతటి రమేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారముతో ఇరువురికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు బద్దుల రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం373 వ కొనసాగింది. ఈ దీక్షకి గుర్రం సిద్ధిరాములు,చల్లూరి చిన్న పోశయ్య ,బల్ల నరహరి సామల భాస్కర్, మారబోయిన సోమయ్య, బింగి రమేష్, దుడుక బాలాజీ ,బండారి రాజు, గుర్రం చంద్రమౌళి , ,ఎలగందుల శ్రీనివస్, కటకం నగేష్ ,కటకం శివ , కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి మద్దతు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి

నవతెలంగాణ- రామన్నపేట

పట్టణ కేంద్రంలో దశాబ్దాల కాలంగా చిన్న చిన్న డబ్బాలు వేసుకుని ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు రోడ్డు వెడల్పు లో మూలంగా ఉపాధి కోల్పోతున్నారని వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆపార్టీ పట్టణ శాఖ సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు భావండ్లపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, తహసీల్దార్, నేతాజీ క్లబ్ కార్యాలయ ప్రాంగణాల్లో దుకాణా మడిగలు నిర్మించి, ఉపాధి కోల్పోతున్న ఈ చిరు వ్యాపారులకు ప్రాధాన్యత నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, నాయకులు గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, ఆముద అంజనేయులు, గంజి అశోక్, మునికుంట్ల లెనిన్, రాసాల రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చౌటుప్పల్

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాసం పూజలు రాజు-సంధ్య దంపతులు ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, దేవస్థానం మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, ఉప్పుల కృష్ణ, జక్కర్తి శేఖర్, బొడిగె బాలకృష్ణ, కాసుల వెంకటేశం, ఉడుగు రమేశ్, నల్ల పర్వతాలుయాదవ్, బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి భాస్కర్, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, వర్కాల రవిగౌడ్, దేవరకొండ భూపాల్‌చారి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

బీఎస్పీ మండల మహిళా కన్వీనర్‌గా కక్కిరేణి శిరీష

నవతెలంగాణ -రామన్నపేట



బీఎస్పీ మండల మహిళా కన్వీనర్ ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి శిరీషను రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల నియమించారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ రామన్నపేట మండలలో మహిళలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి పని చేస్తానని అన్నారు.

బోర్లు ప్రారంభం

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీపీ నిధులతో వేసిన రెండు బోర్లను ఎంపీపీ దర్శనాల అంజయ్య గురువారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేంపల్ల రజిత నర్సిరెడ్డి, జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య.బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ఉప సర్పంచ్ చుక్క బాబు , గ్రామ శాఖ అధ్యక్షులు రేఖల ఇమాన్యుల్ , వార్డు మెంబర్లు సమ్మెట స్వామి, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు యానాల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ,దండేపల్లి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని ప్యారారం, తిమ్మాపూర్, సోలిపేట, చీకటి మామిడి, మర్యాల, చౌదర్ పల్లి గ్రామాలలో 38 కళ్యాణ లక్ష్మీ చెక్కులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సౌజన్యంతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడురి నవీన్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్లుఅప్పగింత

నతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణ పోలీస్ స్టేషన్లోగతంలో ఎప్పుడో పోగొట్టుకున్న సెల్ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్న దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్ల ద్వారా ట్రేస్ఔట్ చేసి దాదాపు 15 మంది ఫోన్లను పట్టుకున్నారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఏసీపీ మొగులయ్య,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో బాధితులకు అప్పగించారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -వలిగొండరూరల్



హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాస్ ప్లాంటేషన్‌లో భాగంగ నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. మాస్ ప్లాంటేషన్‌లో ప్రతి గ్రామానికీ 750 మొక్కల చొప్పున పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ. తీసుకోవాలన్నారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సందర్శించి ధరణిలోని సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, ఓటరునమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సుచించారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో గీతా రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ తీగల కిష్టయ్య,ఆర్ఐ రాజేష్,విక్రమ్,నాగార్జున, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌లో వందశాతం పురోగతి సాధిద్దాం

- డాక్టర్ మల్లికార్జున్ రావు జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ - భువనగిరి



పిల్లలకు వ్యాక్సినేషన్ వేయించడంలో జిల్లాలో వందశాతం పురోగతి సాధించేందుకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పశువైద్య శాఖ సమావేశ హాల్‌లో ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ ,ఇమ్యునైజేషన్ అంశాలపై ఇంటర్ఫేస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో పిల్లలకు టీకాలు వేయించడంలో ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు చాలా కృషిచేస్తున్నారని ఇంకా ఎక్కడ డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ఇందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఆక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ఆశా వర్కర్లతో కలిసి పనిచేయడానికి ముందుకురావడం కృషి అభినందనీయమన్నారు. అనంతరంఆక్షన్ ఎయిడ్ రూపొందించిన బ్రోచర్‌ని జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు ఆవిష్కరించారు. డిప్యూటీ డెమో డాక్టర్ మధుసూదన్ రెడ్డి , జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్, డాక్టర్ సాయిరెడ్డి, ఎస్తేరా రాణి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ఆక్షన్ ఎయిడ్ రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ అధ్యక్షత వహించగా హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేశారు. ఈకార్యక్రమంలో ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు మాధవి, చంద్రకళ, శోభారాణి, ప్రేమలత, మాధవి, కవిత, స్వప్న, రఘుపతి, రామకృష్ణ, వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొడారి వెంకటేష్, మమత, సోమ నర్సయ్య, స్వరూప, ఎఎన్ఎం లు, ఆశాలు , అంగన్ వాడి సూపర్‌వైజర్ పద్మ, టీచర్లు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- వలిగొండ

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యార్థుల సమయనుగుణంగా బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్ మండల నాయకులు చేగురి లక్ష్మణ్ వంశీ,సాయి,ప్రసాద్, శివమణి, మనోజ్, కటంరాజ్, తదితరులు పాల్గొన్నారు

షాపుల్లో చోరీ

- షెటర్లు పైకి లేపి నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో బుధవారం రాత్రి దుకాణ సముదాయాలకు చెందిన షెటర్లు పైకి లేపి దొంగలు నగదు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది . బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బస్టాండు సమీపంలో సాయి కృష్ణ కమ్యూనికేషన్, పద్మజ మెడికల్ హాలులో అర్ధ రాత్రి దాటిన తర్వాత మూసి ఉన్న దుకాణ సముదాయాల సెటర్లను రాడ్ల సహాయంతో పైకి లేపి తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు మెడికల్ షాపులో చొరబడి 95 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. పక్కనే ఉన్న సాయి కృష్ణ కమ్యూనికేషన్ లో తాళాలు పగలగొట్టి చొరబడినప్పటికీ ఎలాంటి నగదు వస్తువులు దొంగలించబడలేదు. సంఘటన స్థలాన్ని సిఐ,వై. సురేందర్ రెడ్డి, ఎస్ఐ జి. వెంకట శ్రీనువాసు పోలీసులతో కలిసి పరిశీలించారు. ఫిర్యాదుదారుడు సారాబు సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రతి షాపు ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని , షాపు బయట లైట్లు వేసుకోవాలని, తెలియని అనుమానితులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని వెంకట శ్రీనివాస్ పట్టణ ప్రజలకు తెలియజేశారు. పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

22న ఎన్‌పీఆర్‌డీ ఆలేరు నియోజకవర్గస్థాయి సదస్సు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఈనెల 22న ఆలేరు పట్టణంలోని వైయస్ ఎస్ గార్డెన్ లో నిర్వహించే ఎన్‌పీఆర్‌డీ ఆలేరు నియోజకవర్గస్థాయి సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంసాయి గూడెం లో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఈ నియోజకవర్గ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, సముద్రాల వేణు, రాములు, జ్యోతి, అండాలు, ఉపేందర్ రెడ్డి చంద్రయ్య, బాలరాజు, ఎస్ నాగేష్ , ఎం శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -వలిగొండ రూరల్



నూతన తహసీల్దార్‌గా పి.శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూముల సమస్యల పరిష్కారానికి మధ్యవర్తులతో కాకుండా నేరుగా మండల కార్యాలయంను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు.

గృహలక్ష్మి ఇంటింటికి సర్వే

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్ గృహలక్ష్మి పథకం కింద గ్రామంలో మంజూరైన ఇంటింటి సర్వే గురువారం నిర్వహించారు .ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకానికి అర్హుల కాదా అనే అంశంపై చర్చించారు .ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రవీణ్ కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న గద్దర్ , జహీర్ అలీఖాన్ సంతాప ప్రచార క్యాంపెయిన్ కార్యక్రమం పోస్టర్‌ను గురువారంమండలంలోని బస్వాపూరం గ్రామంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ ,కో కన్వీనర్ కావాలి యాదయ్య, రాసాల బాలస్వామి, చిక్కుల కరుణాకర్, రాసాల విమలయ్య పాల్గొన్నారు.

దోమల నివారణకు గంబుషియా చేపలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని అనంతారం గ్రామంలో దోమల నివారణకు గంబుషియా చేపలు జిల్లా మలేరియా వైద్య బృందం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వినోద్ పర్యవేక్షణలో గురువారం వదిలారు. దోమల నివారణకు లార్వాలను ఈ చేపలు తింటాయని దీనివల్ల దోమల వృద్ధిని అడ్డుకోవచ్చని అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మధుమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ సాయి రెడ్డి ,స్థానిక హెల్త్ అసిస్టెంట్ సురేష్ కుమార్, అనంతారం గ్రామపంచాయతీ సెక్రెటరీ నర్సింగ్ రావు, ఆశా కార్యకర్త కళ్యానీ, శోభారాణి పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-డిండి

కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వినర్ ఏటీ. కృష్ణ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2014, 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం ఎమ్మార్వోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక యంపిటీసి ఎ.టి. రాధిక, ఎలకుర్తి జైపాల్, మండల ప్రదాన కార్యదర్శి సిన్కార్ సైదా, మండల ఉపాధ్యక్షులు వావిళ్ళ అంజియాదవ్, కుంభం రామకృష్ణ, పులిజాల రమేష్, వావిళ్ళ రేణుయాదవ్. సోమిడి రాజు, అమృత్, సాయియాదవ్, సాయిగౌడ్, కాసుల ద్రోణాచారి, బల్మల పురుషోత్తం, నోముల కృష్ణ, రాకెష్ గౌడ్, రాకెష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ శ్యామ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలందరికి అందించాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైతు బంధు, బీసీ బంధు, దళిత బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు బంటుగిరి, చిలుకూరి శ్యామ్, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడ్ల రమేష్, కన్మాంతరెడ్డి అశోక్‌రెడ్డి, సీతారామ్‌రెడ్డి, కొండేటి శేఖర్, సరిత, పులి విద్యాసాగర్, కంచుకోమ్ముల వేణు, అంతయ్య ప్రసాద్, పరంగి శ్యామ్, చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని బిజెపి మండలాధ్యక్షులు శివర్ల రమేష్ అన్నారు. గురువారం చింతపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు చింతపల్లి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి, కుర్మపల్లి ఎంపీటీసీ గిరిశెట్టి అనిత, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి సందుపట్ల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శిలు కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలస శ్రీను గౌడ్ మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, ఓ బి సి జిల్లా అధికార ప్రతినిధి తాటికొండ రామూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నగేష్, పట్టణ ఉపాధ్యక్షులు గుర్రం నాగచంద్రు, వనం వేణు, సింగ్గిరెడ్డి శ్యామ్ రెడ్డి, పెండం చంద్రమోహన్, జాల వెంకన్న, కృష్ణ పాల్గొన్నారు.

జహంగీర్ మరణం బీఆర్ఎస్‌కు తీరనిలోటు

ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు

నవతెలంగాణ-డిండి



డిండి మండలం ఎర్రారం సర్పంచ్ జాకీర్ సోదరుడు మహ్మద్ జహంగీర్ బుధవారం గుండె పోటుతో మృతి చెందాడు. గురువారం ఎర్రారంలోని జహంగీర్ నివాసంలో మృతిదేహానికి డిండి ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెతో బీఆర్ఎస్ పార్టీ, రైతు బంధు మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, యువజన అధ్యక్షులు మల్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు భగవంతరావు, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ఎంఎ. ఖలీం, శ్రీనయ్య, దర్శనం విష్ణు, రషీద్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త, మిషన్ హెల్ప్ క్లబ్ స్థాపకులు గురిజ మహేష్ సత్యం చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు మానస, దాతల సహకారంతో నాంపల్లి మండలంలోని దామెర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు త్రాగునీరు తెచ్చుకోవడానికి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగిస్తున్న విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్‌లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌లు ఉపయోగించడం వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలు అయినటువంటి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఋషిపాక రఘుపతి, ఉపాధ్యాయులు సైదులు చంద్రశేఖర్, మంజుల, దేవేందర్ మల్లీశ్వరి, రవి, యాదయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణాన్ని ప్రారంభించిన ఎస్ఐ

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో గురువారం ముదిరాజులు కుల దైవం పెద్దమ్మతల్లి గుడిని ఎస్ఐ అజ్మీరా రమేష్ నాయక్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల కుల పెద్దలు అమరోజు రాములు, పూల సైదులు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు జోగు రమేష్, ఈద వెంకటేష్, వార్డ్ నెంబర్ బాలాజీ, తోటిపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని గురువారం ప్రభుత్వ ఆస్పత్రి ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వర్కర్ల కనీస వేతనం వెంటనే చెల్లించాలని లేని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్‌ఖాన్, మాతంగి జాన్, మంగునాయక్, హరిశ్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్ళల్లో కన్నీరు చూస్తే..నా కళ్ళల్లో కన్నీళ్లు వస్తాయి..

- ఆస్తుల కోసం పార్టీ మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి
- రానున్న కాలం కాంగ్రెస్ దే..
- గడపగడపకు తిరుగుతూ పలకరింపు
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పేదల కష్టాల్లో ఉన్నారని తెలిసిన పేదలకు కన్నీళ్లు వచ్చిన తట్టుకోలేని వెంటనే తన కళ్ళల్లో కన్నీరు వస్తాయని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నూతన జెండాను ఆవిష్కరించి ఆ గ్రామ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి పూలదండని వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం పార్టీ మారనానంటున్న నకిరేకల్ ఎమ్మెల్యే ఐదు సంవత్సరాలు గడిచిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయించలేకపోయాడు అని ప్రశ్నించారు. పార్టీ మారిన మరొక నేత గుత్తా సుఖేందర్‌రెడ్డి 600 నుండి 1000 ఎకరాల వరకు భూములను సంపాదించుకున్నారు. ఆస్తుల కోసమే ప్రజలు గెలిపించిన కాంగ్రెస్ పార్టీని వీడి అధికార పార్టీలో చేరి ఇక్కడి ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉండేది ఇంకా రెండు నెలలు మాత్రమే తరువాత రాబోయేది మా కాంగ్రెస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు.

మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలల్లోనే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వృద్ధులకు రూ 4,000 పెన్షన్స్ తో పాటు, ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి, చెల్లించడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే నిర్ణయించిందన్నారు అదేవిధంగా ఏకకాలంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం. అని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తమ మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎల్లారెడ్డిగూడెం గ్రామం అల్లుడు పార్టీ మారినందుకు నన్ను క్షమించాలని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నకిరేకల్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

గడపగడపకు తిరుగుతూ పలకరింపు

అంతకంటే ముందు నార్కట్‌పల్లి అద్దంకి రహదారి పైనుంచి కార్యకర్తలు కలిసి డప్పు మేళాలతో కోలాట బృందంతో కలిసి కాలినడకన ఆ గ్రామంలో దళిత కాలనీకి నడుచుకుంటూ వెళ్తూ గడపగడపకు చిన్న లకు పెద్దలకు పలకరిస్తూ ఇంట్లో ఉన్న వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు. బత్తుల ఉ శయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త మోహన్ రెడ్డి, వేదాసు శ్రీధర్, గ్రామ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, అక్కన పల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, ఐత రాజు యాదయ్య, నేతగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దోబీ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రెండు కోట్ల వ్యయంతో నిర్మించనున్న దోబీ ఘాట్ నిర్మాణ పనులకు బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కే.తారక రామారావు ఆశీస్సులతో చిట్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పనులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలవుతున్నాయన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో బిసి, మైనార్టీ లోన్ లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, గంట శ్రీనివాస్‌రెడ్డి, బొర్రారెడ్డి, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, రుద్రారపు పెద్దలు, దామనూరి కనకయ్య సైదులు, అక్కెనపల్లి నాగయ్య, శీలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం మండల పరిధిలోని బట్టుగూడెం గ్రామం శ్రీ ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాలి లింగారెడ్డి(నమస్తే తెలంగాణ)గౌరవ అధ్యక్షులుగా మూల శేఖర్‌రెడ్డి (నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కూన్‌రెడ్డి



రాంరెడ్డి (సాక్షి), ఉపాధ్యక్షులుగా ఇరుమాది మోహన్‌రెడ్డి(వార్త), ప్రత్యేక సలహాదారులుగా సోమా కృష్ణమూర్తి (సూర్య), కోశాధికారి కారిగా సలికంటి వెంకటయ్య (ఆంధ్ర ప్రభ), సహాయ కార్యదర్శులుగా పగిళ్ల విద్యాసాగర్ (ఈనాడు), కర్నె సైదిరెడ్డి (ఆంధ్ర జ్యోతి), కార్యవర్గ సభ్యుగా రమావత్ శోభన్ బాబు(విజన్ ఆంధ్ర), చిట్టిమల్ల మురళీ కృష్ణ (మనతెలంగాణ)బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ అందరు సమిష్టిగా పనిచేస్తూ సమస్యల సాధనకు కృషి చేయాలని తెలిపారు.



రోడ్లు శిలాఫలికలకే పరిమితమా...

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాల మధ్య అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉండి ప్రయాణాలు చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు గుండా రాత్రి వేలల్లో ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం కోసం ప్రజా ప్రతినిధులు హడావిడిగా శంకుస్థాపనలు చేస్తున్నప్పటికీ, పనులను ప్రారంభించడంలో మాత్రం అధికారులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గట్టుప్పల్ మండల పరిధిలోని తెరట్‌పల్లి నామాపురం గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతుల కోసం నలభై నాలుగు లక్షల అరవై వేలు, కొండాపురం నుండి కొంపల్లి వరకు కోటి అరవై ఎనిమిది లక్షలతో, శేరిగూడెం నుండి మద్దివారి గూడెం రోడ్డుకు ముప్పై నాలుగు లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులకు జూన్ నెలలో స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్లపై ప్రయాణించటం కష్టంగా ఉందని అధికారులు వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన గురువారం నార్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం ఉ త్తటూరు గ్రామానికి చెందిన జంగలి రాకేష్ అతని భార్య లిఖిత(20) తల్లి అనుషతో కలిసి ద్విచక్ర వాహనంపై అమావాస్యను పురస్కరించుకుని మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి బుధవారం వచ్చారు. రాత్రి గట్టుపై నిద్ర చేసి గురువారం తెల్లవారుజామున తన స్వగ్రామానికి వాహనంపై వెళ్తుండగా నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై నార్కట్‌పల్లి నుండి నల్లగొండ వైపు వెళు న్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. లిఖితను ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. ప్రమాదంలో గాయపడ్డ జంగలి రాకేష్, తల్లి అనుషను ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సూర్యాపేట ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో ఈ నెల 20న నిర్వహించే సూర్యాపేట ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో నిర్వహించిన వార్డుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా చైతన్యవంతమైన జిల్లా కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మొదటగా ఈ జిల్లా నుంచి మొదలుపెడతారన్నారు. ఎన్నికల సమయం కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో నిర్వహించనున్న ఈ సభ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కలెక్టర్, ఎస్పీ కార్యాలయలతో పాటు మెడికల్ కళాశాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం కొత్త మార్కెట్ వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా



నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, గౌరయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-తిరుమలగిరి

అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాలు అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కార్యదర్శి యాదగిరి, తిరుమలగిరి రూరల్, పట్టణ అధ్యక్షులు బంగారు రాజు, హనుమంతుయాదవ్, దీనదయాల్, మహేందర్, వెంకన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల ఇండ్లను అర్హులైన అందరికీ ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం దరఖాస్తులను నిరంతరం కొనసాగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఈవిషయమై కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సూర్యాపేట పరిసర ప్రాంతాలలో కుసుమ వారి గూడెం దగ్గర ఇందిరమ్మ మూడో విడతలో, కేసారం, రెండు పడకల గదుల ఇండ్లు పూర్తయి రెండేండ్లవుతుందన్నారు. వాటిని ఇప్పటివరకు పంచకపోగా శిథిలావస్తకు చేరుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దంతాల రాంబాబు, చామల అశోక్, సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో ఆయన నివాసంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి భవనానికి నిధులు మంజూరు చేసినందుకు మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. నార్కట్‌పల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులతో పాటు పలు పెండింగ్ పనులకు నిధులు మంజూరు చెయ్యాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

నేటి నుంచి గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-నాంపల్లి

నేటి నుంచి 20వ తారీకు వరకు మూడు రోజులపాటు నాంపల్లి మండలంలో వచ్చిన గృహలక్ష్మి దరఖాస్తులను అధికారులు గ్రామాల వారిగా ప్రతి దరఖాస్తుదారుని కలిసి వారి దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని నాంపల్లి తహసీల్దార్ జి.దేవా సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల వ్యాప్తంగా గృహ నిర్మాణం కోసం 2214 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధులు, ప్రజలు వారికి సహకరించాలని కోరారు.

వ్యవసాయ బావుల వద్ద మోటారు స్టార్టర్ల ధ్వంసం

నవతెలంగాణం-చిట్యాల

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పలువురు రైతులకు చెందిన వ్యవసాయ బావుల వద్ద బోరు మోటార్లకు సంబంధించిన మోటార్ స్టార్టర్లను ధ్వంసం చేసి రాగి వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చోరీచేశారు. వ్యవసాయబావుల వద్ద వైర్లను కత్తిరించి, సమీపంలో ఉన్న బావి వద్ద కాల్చివేసి రాగి తీగలను తీసుకెళ్లారని బాధిత రైతులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రైతులు రైబస గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, భీమిడి సత్యం రెడ్డి, నక్కిర్తి శ్రీనివాస్, కామాటి లింగయ్య, అనంతయ్యలకు సంబంధించిన మోటార్ వైర్లను దొంగలించినట్లు తెలిపారు.

పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ఉద్యమకారుడు రచయిత చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రంథాలయ చైర్మన్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్‌కి శుభాకాంక్షలు తెలిపి భారత రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థ పరిపాలన, తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాలు, ప్రజాకవి శ్రీశ్రీ రచనలు చాకలి ఐలమ్మ చరిత్ర తదితర పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ భూతరాజు దశరథ చేతుల మీదుగా చైర్మన్, లైబ్రేరియన్ యోగేందర్, యూత్ అధ్యక్షుడు వెంకన్న, సంగెపు శ్రీనివాస్, ఇరికి రామకృష్ణ, తందారి రవి, పున్న సైదులు తందారి రవి, పాశం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలో మర్రిగూడకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండలంలో నిర్వహించిన జిల్లా సన్నాహక సదస్సుకు కొండమల్లేపల్లి నుండి గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వస్కుల తిరుపతయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు విజయ్, కోటయ్య, వెంకటేష్, సాయి, విక్రమ్, రవి, కాశి, సైదులు, సుమో, జగురు తదితరులు ఉన్నారు.

యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-మునుగోడు

ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు ఎన్ని ఆపరేషన్‌లు చేసిన నయం కాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవడమే నయం అని మనస్థాపం చెంది ఓ యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఈపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఆడపు నాగమ్మ (32) గత కొన్ని సంవత్సరాల నుండి కనితి నొప్పితో బాధపడుతూ ఉంది. మూడుసార్లు నిమ్స్ హాస్పటల్లో ఆపరేషన్ చేసినప్పటికీ ఆరోగ్య సమస్య మెరుగు కాక రోజురోజుకీ కనితి పెరిగిపోయి తీవ్ర తలనొప్పితో బాధపడుతూ ఉండేది. దీంతో ఆరోగ్య పరిస్థితి నయం చేసుకునేందుకు స్తోమత లేక తీవ్ర మనోవేదనకు గురై ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలు అన్న ఆడెపు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై సిహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



చీకటిమామిడి 'పంచాయితీ' ఫిర్యాదుపై డీఎల్‌పీఓ విచారణ

నవతెలంగాణ-మునుగోడు

మండలం చీకటిమామిడి గ్రామ పంచాయితీలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా గ్రామసభలు, సమావేశాలను నిర్వహించకుండా సర్పంచ్, కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆ గ్రామ ఉపసర్పంచ్ ఏరుకొండ శ్రీనివాస్ ఇటీవల డీపీఓకు ఫిర్యాదు చేయగా డీపీఓ ఆదేశానుసారం గురువారం డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ చీకటిమామిడి గ్రామపంచాయితీలో సభ్యులతోపాటు సర్పంచ్, కార్యదర్శుల విచారణ నిర్వహించి పంచాయితీ రికార్డులను పరిశీలించి వాటిని స్వాధీనపరచుకొని డీపీఓ కలెక్టర్‌లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలనుల్లగించి విధి నిర్వహణ కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీఓ సుమలత, ఇన్‌చార్జి కార్యదర్శి సుందరి, మురళి, మనోహర్, గ్రామ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జిగా లక్ష్మీ తిరుపతినాయక్

నవతెలంగాణ-డిండి

యూత్ కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డిండి మండలం ప్రతాప్‌నగర్ గ్రామ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో భాగంగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేయడానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న తనపై నమ్మకంతో హుజూర్‌నగర్ ఇన్‌చార్జిగా నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి సురభి ద్వివేదికి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి ఖాలీద్‌కు ఆమె ధన్యవాదములు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గారి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు.

శుద్ధజలంతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

శుద్ధ జలంతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మండల పరిధిలోని అనంతారం సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి చెంది మరణించిన బొడ మహేందర్ జ్ఞాపకార్థం నీటిశుద్ధి యంత్రాన్ని పాఠశాల హెచ్ఎం బైరెడ్డి వాణిశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మామిడి పరంధాములు, బొడ మహేందర్ సోదరుడు బొడనరేందర్, బొడ జానయ్య, దండేపల్లి సత్యనారాయణ, పుట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడడం నిషేధం

నవతెలంగాణ నేరేడుచర్లటి

పురపాలక సంఘం పరిధిలో 120 మైక్రాన్ ల కన్న తక్కువ మందం ప్లాస్టిక్ కవర్లు వాడడం నిషేధమని ఇన్‌చార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ షరీఫ్ అన్నారు. గురువారం మాలోతు శివకుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, కార్యాలయ వార్డు అధికారుల బృందంతో పురపాలక సంఘం పరిధిలో దాడులు నిర్వహించారు. దాడుల్లో 55 కిలోల ప్లాస్టిక్‌ను సీజ్ చేసి రూ.2 వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు షేక్ నజీర్, షేక్ నాగుల్‌మీరా, పోలే గోపినాథ్, గుణగంటి మధుసూదన్ రావు, షేక్ రహీంపాషా, స్వీపర్ ఇంజమూరి శ్రీను పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ నర్సింగ నరేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ తరపున కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు భైరబోయిన భూమయ్య, ఉపాధ్యక్షుడు నలుగురి రణధీర్, ప్రధాన కార్యదర్శి బైరిక శ్రీనివాస్, నర్సింగ ఎల్లయ్య, రాంబాబు, నోముల లవ్‌కుమార్, సతీష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

20న సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వర్‌రావు కోరారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా పట్టణం నుండి పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు వెంపటి మధుసూదన్, షేక్ నయీమ్, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, బత్తుల ఉపేందర్, సంపేట ఉపేందర్‌గౌడ్, కనగాల శ్రీధర్, పిట్టల భాగ్యమ్మ, అలవాల అపర్ణ వెంకట్, సత్యనారాయణ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం ఆ సంఘం సభ్యత్వ నమోదును మండలంలోని చిమిర్యాల, మంగలితండా, నల్లబండగూడెం రెడ్లకుంట, కూచిపూడి, లక్ష్మీపురం, టీబీపాలెం, అల్వా లపురం పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.పిచ్చయ్య, మాతంగి శ్రీనివాస్, కె.అంజనేయులు, అంజనేయులు, సైదిరెడ్డి, మైసయ్య, పాండురంగాచారి పాల్గొన్నారు.





సబ్ స్టేషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ 33/ 11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం పనులకు గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం అందించని విధంగా 24 గంటల నాణ్యమైన కరెంటు ఒక్క తెలంగాణలోనే కేసీఆర్ నాయకత్వంలో కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధితులకు అందజేశారు. శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యేను తిరుగండ్లపల్లి సర్పంచ్ ఐతపాక జంగయ్య, ఎంపీటీసీ రాజమణి హరికృష్ణ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల వెంకటేశ్వరరావు, దేవరకొండ డీఈ జి. దేవకుమార్, ఏఈ రాజేష్, కాంట్రాక్టర్ పృథ్వీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యే ప్రగతికి సోపానం

● బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యయే ప్రగతికి సోపానమని విద్య తోనే సమసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి అన్నారు. గురువారం పెద్దవూర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాధమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. మనకు ఉన్న దాంట్లో కొంత ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైనా సంతృప్తి లభిస్తుందన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి పౌండేషన్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు నాగార్జున, తిరుమలగిరి సర్పంచ్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, చింతపల్లి సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, సుంకిశాల సర్పంచ్ కెళావత్ జ్యోతి రామకృష్ణ, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి,బిసి సెల్ యూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, వివియస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో గురువారం శ్రీ కనకదుర్గ ఆలయం నుండి ,తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం ఇన్చార్జి తహసిల్దారు ఇద్రీస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి శెట్టి మునిందర్, పసుపునూరు. వీరేశం,సముద్రాల. కుమార్, ఐత.వెంకటేష్, సిహెచ్. ప్రకాష్, సముద్రాల సత్యం, శ్రీనివాస్, బజూరి.రవీందర్, సీతారాములు, సముద్రాల బిక్షపతి, ఎం వెంకటేష్, మురారి శెట్టి . రాజేశ్వర్, గంప కృష్ణ,సముద్రాల. రవి, నాగ బండి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తెలంగాణ రాష్ట్రం వచ్చాక కొత్తగా రేషన్‌కార్డు మంజూరు చేయకపోవడంతో కొత్తగా ఏర్పడిన కుటుంబాలు రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నాయని, కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డు మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు ఇస్లావత్ పాండునాయక్, బిజేవైఎం రాష్ట్ర నాయకులు మెండే అనిల్‌కుమార్ అన్నారు. గురువారం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, డబల్ బెడ్ రూమ్ వెంటనే అందించాలని కోరుతూ మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, జెవెంకటేష్ , మోహన్, రాంమ్మూర్తి, రాజు, బాలు, రాంజీ, రంగా, సాయిరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టేస్టీ కేరళ బేకరీ సీజ్

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కుళ్లిన కేక్లు, నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులతో గురువారం మున్సిపల్ అధికారులు టేస్టీ కేరళ బేకరీని సీజ్ చేశారు. కుళ్లిన కేక్ లు, బూజు పట్టినబ్రెడ్ లను అమ్ముతున్నట్టు ఫిర్యాదులు రావడంతో విచారణ చేసి బేకరీని సీజ్ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తెలిపారు. బేకరీ లోని కేక్లు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. బేకరీలు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, దుకాణాల్లో నాణ్యత ప్రమాణాలు ఉన్న ఆహార పదార్థాలు, వస్తువులు విక్రయించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ కుమార్, బి.మోహన్, బి.శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వసతి కల్పించాలి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తానని ప్రకటన చేసి ఇప్పటి కూడా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండల కమిటీని 19 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం హాలియాలో జరిగే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 44వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. కమిటీ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ.శ్రీధర్, కే.సాయి వంశీ, కమిటీ సభ్యులుగా నితిన్, జీవన్, శివాజీ, రాజేష్, పవన్ అంజి, సంధ్య, నందిని, శ్రావణి,జాన్సీ, దీపిక, పావని తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్‌నాయక్, కుర్ర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో పెద్ద గొల్ల వల్లాల శివ మల్లయ్య మాతృమూర్తి వల్లాల రాజమ్మ అనారోగ్యం కారణంగా ఇటీవలే మృతి చెందినారు. గురువారం, వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రెటరీ జనరల్, ప్రజా చైతన్య వారిది పాపట్ల నరహరి పరామర్శించి, వారి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు అధ్యక్షులు ఆకుల బాలనరసింహ యాదవ్, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు ఆకుల శ్రీనివాస్ యాదవ్, రాసాల సత్తయ్య, ఆకుల యాదగిరి, ఆవుల బాలయ్య, వల్లాల ఆంజనేయులు, మోత్కుపల్లి బిక్షపతి, ఎముడల వెంకటేష్, ఆకుల వెంకటయ్య ఆకుల బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో గుండె పోటుతో మరణించిన కందుకూరి యాదయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరుపున పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బద్దం సంజీవ రెడ్డి,పబ్బు రవీందర్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడ వెంకటేష్, మహిపాల్, రవీందర్, సత్తయ్య,గిరిబాబు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని ప్లకార్డులతో నిరసన

నవ తెలంగాణ-మోత్కూరు

అత్యంత వెనుకబడిన మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరులో రెవెన్యూ డివిజన్ కార్యాలయం లేకపోవడంతో మోత్కూరు, అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీ దేవికాల్వ, గుండాల మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామాల ప్రజలకు సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత 2016లో కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం భౌగోళికంగా అన్ని అర్హతలు ఉన్న మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో ఇక్కడ ఉన్న రూరల్, వాటర్ సర్వీసెస్, నీటి పారుదలశాఖ, ఎస్టీ సంక్షేమ వసతి గృహం, ఇంటర్ కాలేజీ, బాలుర వసతి గృహం గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం తరలించిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు ఇప్పుడే మంచి అవకాశమని, పార్టీలకతీతంగా నాయకులు, విద్యార్థి, యువజన సంఘాలు, ఉద్యోగులు, మేధావులు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిలిగొండ మత్స్యగిరి, బొడ్డుపల్లి మైసయ్య, గంజి రాములు, బుంగ రవి, నిమ్మల నర్సింహ, బొడ్డుపల్లి యాకయ్య, మధు, అంజయ్య, మారయ్య, నరేష్, రాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుంద ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలానికి చెందిన 93మందికి రూ.93లక్షలు కల్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెల్లుగురి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహ, తోటకురి పరమేష్, శీలం శేఖర్‌రెడ్డి, దేపావత్ నరేందర్, రమావత్ చందు, మద్దిమడుగు కర్ణయ్య, గుండాల శ్రీనివాస్‌యాదవ్, బొడ్డుపల్లి మహేందర్, బొడ్డుపల్లి కృష్ణ, అమరెందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలసొంతింటి కల నెరవేర్చాలి

నవతెలంగాణ-చండూర్

పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బురకల దశరథ గౌడ్ అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలనువారు సందర్శించారు. ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిరుపేదలందరికీ 3 లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, బిఆర్ఎస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు పెంచి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళారులకు తావు ఇవ్వకుండా నిరుపేదలకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మరోసారి రెచ్చిపోయిన దొంగలు

● 6తులాల బంగారం, 1.10లక్షల నగదు అపహరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో దొంగలు మరోసారి రెచ్చిపోయారు.....నాగార్జున నగర్ లో తాళం వేసిన ఇంటిలో అర్ధరాత్రి చొరబడి 1.10లక్షలనగదు,ఆరు తులాల బంగారం, 35 తులాల వెండి కొల్లగొట్టిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది.నాగార్జున నగర్ లో నివాసం ఉండే రాగిరెడ్డి జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లగా బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంటిలోకి చొరబడి సొత్తు అపహరించుకుపోయారు. గురువారం ఇంటికి చేరుకున్న వారు దొంగతనం జరిగిందని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఒకటవ పట్టణ ఎస్సై శ్రీను నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదే రాత్రి పక్కన ఉన్న బృందావన్ అపార్ట్ మెంట్ లో విదేశాల్లో ఉంటున్న రామిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో సైతం దొంగలు చోరీకి పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మధ్యకాలంలో పోలీసులను సవాలు చేస్తూ.. దొంగలు రెచ్చిపోయి పలు ఇళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. పట్టణవాసులు దొంగల భయంతో కంటి మీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్నారు.